నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శుక్రవారం 9-2-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:149 పేజీలు:6 వెల: రూ.1/-

చురక

జీరో ఐనా హీరో ఐనా
జనం చేతి రాతలు
ఎదుటి పార్టీ చితిని కోరి
ఎందుకేడ్పు రోతలు.

జయాపజయాల గతం
చరిత విస్మరిస్తె ఎలా
కమలమైన హస్తమైనా
గతితప్పితే వృధా కల

-వేల్పుల నారాయణ
9440433475

శ్రీశైలం డ్యామ్‌ని సందర్శించిన సేఫ్టీ కమిటీ.

అమరావతి, ఫిబ్రవరి 8:శ్రీశైల జలాశయం ను జాతీయ జలాశయాల సేఫ్టీ కమిటీఎన్డీఎస్ఏ, కేఆర్ఎంబి సభ్యుల బృందం.. గురువారం సందర్శించారు. జలాశయ సందర్శనలో భాగంగా రెండు రోజుల పాటు ఈ బృందం శ్రీశైలంలో పర్యటనించనుంది. ఈ సేఫ్టీ కమిటీలో ఎన్డిఎస్ఏ చైర్మన్ వివేక్ త్రిపాఠి, సాంకేతిక సభ్యుడు రాకేష్ కశ్యప్, కెఆర్ఎంబి సంబంధించిన దాదాపు10 మంది బృంద సభ్యులు ఉన్నారు.,ప్రాజెక్ట్ పరిశీలనకు వచ్చిన సభ్యుల బృందానికి శ్రీశైల జలాశయ ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి, పలువురు డ్యామ్ ఇంజనీర్లు వారి వెంట ఉన్నారు. ముఖ్యంగా శ్రీశైలం జలాశయంను కృష్ణ బోర్డు (కెఆర్ఎంబి) పరిధిలోకి తేనున్న క్రమంలో డ్యాం భద్రత, నిధులు, ఖర్చు, పనుల నిర్వహణ,నీటి నిల్వలు, తదితర అంశాలపై పూర్తిస్థాయిలో జలవనరుల నిపుణుల కమిటీ అధ్యయనం చేస్తుంది.జలాశయం భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి జలాశయం వివరాలను డ్యామ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలానే 2009 లో జలాశయం వరదలపై అధికారులతో తెలుసుకొని డయగ్రామ్స్, వీడియోలు, మ్యాపులను పరిశీలించారు.

సంక్షేమం, అభివృద్ధే తమ ప్రభుత్వం లక్ష్యం

-ఆరు గ్యారంటీలను అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది
-మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 15 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా
-త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు
-మహాలక్ష్మి పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్
- గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్‌ను అందిస్తాం
-కొత్తగా ఏర్పాటు చేసిన టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం
-రాష్ట్ర మంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
-ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగం

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, యువత బలిదానాలు, విద్యార్థుల అలుపెరగని పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వారందరికీ తమ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలియజేసు న్నదని చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. శాసన సభ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. మహాకవి కాళోజీ మాటలతో ప్రసంగాన్ని ప్రారంభించారు. 'ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కోసం ఆరు గ్యారంటీలను అమలు చేయడానికి కట్టుబడి ఉంది. అందులో రెండు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశాం. మహాలక్ష్మి పథకం కింద ఇప్పటికే 15 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సదుపాయాన్ని ఉపయోగించుకున్నారు. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తుంది.ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. వివిధ వర్గాల ప్రజల నుంచి 1.28 కోట్లకుపైగా దరఖాస్తులు అందాయి. నిర్ధిష్ట సమయంలోగా ఆరు హామీలను అమలు చేస్తాం. మహాలక్ష్మి పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్‌ను అందిస్తాం. కొత్తగా ఏర్పాటు చేసిన టీఎస్‌పీఎస్సీ ద్వారా 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. పాలమూరు-రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టల నుంచి విద్యారంగం వరకు తెలంగాణలోని వివిధ రంగాలు తమ భవిష్యత్ ప్రణాళికలో ఉన్నాయి. హైదరాబాద్ గత వైభవాన్ని పునరుద్ధరించాలని, అదే సమయంలో రాష్ట్ర మంతటా అభివృద్ధిని వికేంద్రీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శకతను పునరుద్ధరించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలపై భారం మోపకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడమే ప్రభుత్వానికి తక్షణ సవాలు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, నిర్వహణలో బాధ్యత, జవాబుదారీతనాన్ని అవలంభించడానికి ఈ బడ్జెట్ ఒక సదావకాశం. రాష్ట్రంలో అత్యధిక జనాభాకు జీవనోపాధిని సమకూరుస్తున్న వ్యవసాయం వెన్నెముకగా ఉంది. ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పోషించే కీలక పాత్రను గుర్తిస్తూ, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. రైతు భరోసా, పంట రుణమాఫీ, పంట మార్పిడీ కార్యక్రమాలు, ఉద్యానవన అభివృద్ధి, నాణ్యమైన విత్తనాలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతాంగ సాధికారతను లక్ష్యంగా పెట్టుకున్నాం.నూతన ఎంఎస్ఎంఈ విధానాన్ని తీసుకురావడంతోపాటు ఎంఎస్ఎంఈలకు సహాయపడటానికి, వారి ఇబ్బందులను నివారించడానికి ఒక ప్రత్యేక సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తాం. ఐటీ, ఫార్మా వంటి రంగాలకు ప్రభుత్వ సహకారం కొనసాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనలో భాగంగా రూ.40 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టించడమే కాకుండా, సమాజంలోని అన్ని వర్గాలకు కనీన ధరలకే అందుబాటులోకి తేవడంపై దృష్టి సారిస్తాం. ప్రతి కుటుంబం వేగవంతమైన డిజిటల్ అనుసరణ అవకాశాల ద్వారా వచ్చే ప్రయోజనం పొందేందుకు ఒక సార్వజనీన సమగ్ర డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్‌ను కృత్రిమ మేధస్సుకు ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. 50 నుంచి 100 ఎకరాల్లో ఏఐ సిటీని ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. రూ.2 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలను ఆధునిక టెక్నాలజీ సెంటర్లుగా మార్చనుంది.రాష్ట్రంలో నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తుంది. వేగంగా మారుతున్న జాబ్ మార్కెట్ డిమాండ్లకు అనుగుణంగా అవసరమైన పరిజ్ఞానం, నైపుణ్యంతో యువతను సన్నద్ధం చేస్తూ ఇవి ప్రతిభా కేంద్రాలుగా పనిచేస్తాయి. విద్యుత్ అవసరాలకు రాష్ట్రం ప్రధానంగా బొగ్గుపై ఆధారపడుతున్నది. విద్యుత్ ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడానికి అలాగే పర్యావరణ పరిరక్షణల లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛ ఇంధనపు వాటాను పెంచాల్సి వుంటుంది. అధిక డిమాండ్ అవసరాలను తీర్చడానికి హరిత ఇంధనం అంటే సౌర, పవన, హైబ్రిడ్‌తోపాటు నిల్వ ఇంధనం వంటి అన్ని రకాల హరిత ఇంధనాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక సమగ్ర 'ఇంధన పాలసీ'తో ముందుకు రానుంది. హరిత ఇంధనం వాటాను గణనీయంగా మెరుగుపరిచి, 2030 సంవత్సరం నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది.' అని గవర్నర్ తమిళిసై అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం ఉభయ సభలు రేపటి వాయిదాపడ్డాయి.

కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

-రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించింది
-కృష్ణా బేసిన్ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారు
-గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత ఏంటో అర్థమవుతోంది
-అసెంబ్లీ సమావేశాల అనంతరం మీడియా చిట్‌చాట్‌లో రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: కాళేశ్వరంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం చిట్‌చాట్‌లో రేవంత్ మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసిందని చెప్పారు. రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించుకోవాలని హైకోర్టు సూచించిందని గుర్తు చేశారు. హైకోర్టు అంశాలను కేబినెట్‌లో లేదా అసెంబ్లీలో చర్చిస్తామన్నారు. కృష్ణా .జలాల విషయంలో కేసీఆర్ చిత్తశుద్ధిని ప్రజలు చూశారని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రజలు బీఆర్ఎస్‌ను తిరస్కరించారన్నారు. కేసీఆర్, గురించి ప్రజలు మర్చిపోయారని తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి రాలేదంటేనే కేసీఆర్ బాధ్యత ఏంటో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ కాలం చెలిన ఔషధమని పేర్కొన్నారు. విపక్షనేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.మిషన్ భగీరథపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు.ఉద్యోగ నియామకాల విషయంలో తాము ఎంతో స్పష్టతంగా ఉన్నామని రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు రాజ్యసభ ఎన్నికల్లో ఎవరు పోటీ చేస్తారనేది.. అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పారు. కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామని తెలిపారు. అసెంబ్లీలో బీఆర్ఎస్‌కు చాంబర్ ఇవ్వాలని కోరారు. వారికి చాంబర్ ఎక్కడ ఇవ్వాలి, ఎక్కడ ఇవ్వవద్దు అనేది తమ పరిధిలోని అంశం కాదని.. ఇది స్పీకర్ పరిధిలోని అంశంగా ఆయన పేర్కొన్నారు.

డిప్యూటేషన్, బదిలీలకు ఎంత దండుకున్నావో లెక్కలు తీయాలా?.కవితను ప్రశ్నించిన మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, ఫిబ్రవరి 8: టీఎస్ఐఎస్సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డిని తప్పించాలని కవిత మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ఆంధ్ర వ్యక్తిని నియమించారని మాట్లాడటం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. పదేండ్లు పాలన చేసిన వాళ్లు రెండు నెలల పాలనపై విమర్శలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. అసెంబ్లీ అవరణలో ఆమె మీడియాతో మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రాల కాంట్రాక్టులను పెంచి పోషించినది కేసీఆరేనని అన్నారు. మహేందర్ రెడ్డి అవినీతి అధికారి అయితే బీఆర్ఎస్ పాలనలో డీజీపీగా ఎందుకు పెట్టారు? అని నిలదీశారు.

సింగరేణిలో ఉద్యోగాలు ఇస్తే తప్పుపడుతున్నారు కానీ బీఆర్ఎస్ దళారులు సింగరేణిలో ఉద్యోగాలు పొందారని ఆరోపించారు. సింగరేణి నిధులు, ఉద్యోగాలు ఎవరు తన్నుకుపోయారో అందరికి తెలుసని అన్నారు. సింగరేణిలో డిప్యూటేషన్, బదిలీలకు లెటర్లు ఇచ్చి ఎంత దండుకున్నావ్.. లెక్కలు తీయాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదని.. తాము ఇస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

నిరుద్యోగులకు ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తమదని అన్నారు. మహేందర్ రెడ్డి మీలాగా లిక్కర్ స్కామ్, పేపర్ లీక్ చేశారా లేక ఒకే రూమ్ లో కావాల్సిన వాళ్లకు పరీక్షా రాయించారా అని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే ఈ డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు.

ఈ నెల 18న ఆఫ్రికాలో డబ్ల్యూటీఐటీసీ సమ్మిట్

హైదరాబాద్, ఫిబ్రవరి 8: తెలుగురాష్ట్రాల్లోని ఐటీ, పరిశ్రమల రంగాలకు విదేశాల్లోని అవకాశాలను చేరువ చేసే క్రమంలో వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ ఈనెల 18న ఆఫ్రికాలో సమ్మిట్ నిర్వహించనుంది.

ఈ మేరకు సమ్మిట్ లోగోను ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు గురువారం పార్క్‌హయత్ హోటల్‌లో ఆవిష్కరించారు.

దక్షిణాఫ్రికాలోని జోహనెస్‌బర్గ్‌లో ఈ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు డబ్ల్యూటీఐటీసీ ప్రెసిడెంట్ సందీప్ కుమార్ మక్తాల తెలిపారు. టెక్నాలజీ ఎక్స్ఛేంజ్‌తో పాటు వ్యాపార విస్తరణకు ఈ సమ్మిట్ ఉపయోగపడుతుందని వివరించారు. అంతేకాదు ఇథియోపియా, లెసోథో, కింగ్‌డాం, కెన్యా, జింబాబ్వే తదితర దేశాల్లో డబ్ల్యూటీఐటీసీ బృందం పర్యటించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్యాణ్ కృష్ణ, నివ్య, శ్రీధర్ గోనెపల్లి, రవితేజ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9 న హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ అవార్డుల సెమినార్

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) ;హోప్ థియోలాజికల్ యూనివర్సిటీ ఆధ్వర్యం లో ఈ నెల 9 న గ్రాడ్యుయేట్ అవార్డుల సెమినార్ నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో మద్యాన్నం 1 గంటకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణా రాష్ట్ర బిసి కమిషన్ చర్మెన్ వకులభరణం కృష్ణమోహన్, వేణుగోపాలాచారి, బి.మధుసూదన్, డెవిల్ పాల్, పాండు ప్రీం కుమార్ ,కే.జ్యోతి హాజరవుతున్నట్లు తెలిపింది.

రాష్ట్రంలో మెజారిటీ ఎంపీ సీట్లు గెలుస్తాం: కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8: రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కుట్రలు చేసినా.. మెజారిటీ ఎంపీ స్థానాలు గెలిచేది ముమ్మాటికి బీజేపీయేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు.

ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. ఇచ్చిన ఆరు ప్రధాన హామీల్లో రెండు మాత్రమే అమలు చేశారని, మిగతావి ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ కుతిల రాజకీయం చేస్తుందని ఆరోపించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 17ఎంపీ స్థానాల్లో తమ పార్టీ పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈసారి హైదరాబాద్ పార్లమెంటు స్థానంపై ఫోకస్ పెట్టామని, అక్కడ కూడా గెలిచేందుకు శాయశక్తులా పని చేస్తామని తెలిపారు.

ఈనెల 10 నుంచి కడప లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

తిరుపతి, ఫిబ్రవరి 8: వైఎస్ఆర్ జిల్లా దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 10 నుంచి 18వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఇందుకోసం ముందుగా ఈనెల 9న సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని తెలిపారు.

10వ తేదీ ఉదయం 10.30 గంటలకు ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని వివరించారు. 15న స్వామివారి కల్యాణోత్సవం, 19న పుష్పయాగం కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

10వ తేదీ ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభ వాహనం, 11న ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి, పెద్దశేష వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని వివరించారు. 12 ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి సింహ వాహనం, 13న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి హనుమంత వాహనం, 14న ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి గరుడ వాహనం(ఉజీటీబీటజీ ఎజీప్రజీనిజీఎ) , 15న ఉదయం కల్యాణోత్సవం, రాత్రి గజవాహనంపై ఊరేగుతారని తెలిపారు.

16న ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 17న ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి అశ్వ వాహనం, 18న ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంసవాహనం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని అన్నారు.

వారి చర్య మా ప్రభుత్వానికి దిష్టి చుక్కలాంటిదే.. కాంగ్రెస్ బ్లాక్‌పేపర్‌పై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: గత పదేళ్ల మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రవేశపెట్టిన 'బ్లాక్ పేపర్' పై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ప్రతిపక్ష పార్టీ విడుదల చేసిన ఆ పేపర్ తమ ప్రభుత్వానికి 'దిష్టి చుక్క' లాంటిదని వ్యాఖ్యానించారు. తమపై చెడు కన్ను పడకుండా చేస్తుందని అన్నారు.

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే 'బ్లాక్ పేపర్'ను గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఆ పత్రాన్ని విడుదల చేసిన వెంటనే ప్రధాని మోదీ.. పదవీకాలం ముగియనున్న ఎంపీలకు వీడ్కోలు పలికేందుకు రాజ్యసభకు వెళ్లారు. సభను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ చర్యపై వ్యంగ్యంగా స్పందించారు. 'ఖర్గేజీ ఇక్కడ ఉన్నారు. ఓ పిల్లాడు ఏదైనా మంచి చేస్తే. ప్రత్యేక సందర్భంలో ఆ పిల్లాడికి మంచి దుస్తులు వేస్తే.. చెడు కల్లు పడకుండా ఉండేందుకు కుటుంబంలో ఎవరైనా దిష్టి చుక్క పెడతారు. అలాగే, గత 10 ఏళ్లుగా దేశం కొత్త శ్రేయస్సు శిఖరాలను అధిరోహిస్తోంది. అందుకు మన ప్రభుత్వంపై చెడు కన్ను పడకుండా మనం సురక్షితంగా ఉండేందుకు కాలాతిక (దిష్టి చుక్క) పెట్టే ప్రయత్నం జరిగింది. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బ్లాక్ పేపర్ మా ప్రభుత్వానికి దిష్టి చుక్క లాంటిదే. మాపై చెడు చూపులు పడకుండా చేస్తుంది. ప్రతిపక్షాల చర్యను మేం స్వాగతిస్తున్నాం. అందుకు నేను ఖర్గే జీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అంటూ మోదీ వ్యంగ్యంగా స్పందించారు.

కారు దిగి చేయిపట్టుకున్న మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: డిసెంబర్‌లో వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇటీవల కాలంలో పలువురు బీఆర్ఎస్ నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు. స్థానిక నేతల నుంచి రాష్ట్ర స్థాయి నేతల వరకు ఈ వలసల పర్వం కొనసాగుతుండడం బీఆర్ఎస్‌ను కలవరపెడుతోంది. భవిష్యత్తులోనూ ఇది కొనసాగే అవకాశం ఉండడంతో బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వంలో కలవరం మొదలైంది. తాజాగా మరో కీలక నేత బీఆర్ఎస్‌ను వీడి హస్తం గూటికి చేరారు.జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ దీపా మున్షీ సమక్షంలో బాబా ఫసియుద్దీన్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై బాబా ఫసియుద్దీన్ కొంతకాలంగా అసంతృప్తితో ఉన్నారు. ఈ క్రమంలోనే ఉద్యమకారులకు పార్టీలో ప్రాధాన్యం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో ప్రాణహాని ఉందని చెప్పిన అధిష్ఠానం పట్టించుకోలేదంటూ బాబా చెప్పారు. కాగా ఇటీవల బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కూడా పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే.

ఫ్యామిలీ పాలన కాదు.. మంచిగా పని చేస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయ్.. -ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ కౌంటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 8: బడ్జెట్ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మధ్య ఆసక్తికర చర్చ జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఎదురుపడిన ఇరువురు నాయకులు ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పదవి ఎప్పుడు వస్తుందని రాజగోపాల్ రెడ్డిని కేటీఆర్ అడిగారు. దీంతో మీ లాగానే తమకు ఫ్యామిలీ ఎఫెక్ట్ పడుతున్నదని రాజగోపాల్ రెడ్డి సమాధానం ఇచ్చారు. కుటుంబ పాలన కాదు.. మంచిగా పని చేస్తే కీర్తి ప్రతిష్టలు వస్తాయని కేటీఆర్ కౌంటర్ వేశారు.

ఎంపీగా మీ కూతురు కీర్తి పోటీ చేస్తుందా, మీ అబ్బాయి సంకీర్త్ పోటీ చేస్తున్నారా అని రాజగోపాల్ రెడ్డిని కేటీఆర్ అడిగారు. తన భార్య లక్ష్మి పోటీ చేస్తుందని సరదాగా సమాధానం ఇచ్చారు. దయచేసి తనను వివాదాల్లోకి లాగొద్దని రాజగోపాల్ రెడ్డి అనడంతో.. తర్వాత మాట్లాడదాం అంటూ కేటీఆర్ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

నేటి కందం- నేటికి అందం

మానిత సేవల నొసగిన
జ్ఞానులకొక స్మారకముగ చక్కని గతిలో
రాణించగ ప్రచురించిరి
పూనికతో మొట్ట మొదటి పోస్టలు స్టాంపున్

(9-2-1931 మొట్ట మొదటి సారి గొప్పవారి చిత్రాలతో పోస్టల్ స్టాంప్ విడుదల చేసిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

పప్పు ధాన్యాల సాగుతో సుసాధ్యమవుతున్న పోషకాహార భద్రత !

(10 ఫిబ్రవరి "ప్రపంచ పప్పు ధాన్యాల దినోత్సవం" సందర్భంగా)

అధిక ప్రోటీన్లను కలిగిన ఆహార పదార్థాల్లో పప్పు ధాన్యాలు ముఖ్యమైనవి. పప్పు ధాన్యాల ఆహారాన్ని తీసుకున్నపుడు కడుపు నిండిన భావన, త్వరగా ఆకలి వేయకపోవడం లాంటివి మన అనుభవంలోకి వస్తాయి. పప్పు కూరలు, పిండి వంటలు, ఆకుకూర పప్పు, ముద్ద పప్పు లాంటి వంటలు లేకుండా మన భోజనాలు పరిపూర్ణం కావడం లేదు. మనం తీసుకునే సాధారణ ఆహారంలో అత్యంత పోషక విలువలు కలిగిన పప్పు వంటలు తప్పనిసరిగా అవసరం అవుతున్నాయి. పది వేలకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగిన పప్పు ధాన్యాల చరిత్ర మానవ, జంతు పోషకాహార జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. అందరికీ పోషకాహార భద్రత కల్పించడంలో పప్పు ధాన్యాల అవసరం వెలకట్టలేనిది.

ప్రపంచ పప్పు ధాన్యాల దినం-2024 నినాదం:

మానవాళి ఆరోగ్య పరిరక్షణతో పాటు నేల సారం పెంచడానికి పప్పు ధాన్య పంటలు (లెగ్యూమ్స్) అనాదిగా ఉపయోగపడుతున్నాయని మనకు తెలుసు. పోషకాహార లోపం, శారీరక పెరుగుదల ఆగిపోవడం, రక్తహీనత, వ్యాధుల వ్యాప్తి లాంటి ప్రతికూలతలను అధిగమించడానికి సరైన సమాధానంగా పప్పు ధాన్యాల వినియోగ ఉద్యమం రావలసిన సమయం ఆసన్నమైంది. ఆర్థిక, సామాజిక, పర్యావరణ పరిరక్షణలను దృష్టిలో పెట్టుకొని పప్పు ధాన్యాల పోషక విలువలు, పప్పు ధాన్యాల సాగు లాంటి అంశాలను సామాన్య ప్రపంచ మానవాళికి వివరించడానికి 2019 నుంచి ప్రతి ఏట 10 ఫిబ్రవరి రోజున "ప్రపంచ పప్పు ధాన్యాల దినం (వరల్డ్ పల్సెస్ డే)" నిర్వహించుకోవాలని ఐరాస సూచిస్తున్నది. పప్పు ధాన్యాల ప్రాధాన్యాన్ని ఏకరువు పెట్టడానికి 2016 సంవత్సరాన్ని "అంతర్జాతీయ పప్పు ధాన్యాల సంవత్సరం"గా ఐరాస కూడా పాటించడం చూసాం. ప్రపంచ పప్పు ధాన్యాల దినం - 2024 నినాదంగా "నేల, మానవాళి పోషణలో పప్పు ధాన్యాలు (పల్సెస్ : నరిషింగ్ సాయిల్ అండ్ పీపుల్)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. ఐరాస అంచనాల ప్రకారం ప్రపంచ దేశాల పప్పు ధాన్యాల దిగుబడులను 2050 నాటికి రెట్టింపు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కూడా ప్రణాళికలు వేస్తున్నది. ఆకలి, పేదరికం, ఆహార కొరతలను తగ్గించడానికి, సంపూర్ణ పోషకాహారం అందించడానికి పప్పు ధాన్యాల ప్రస్తావన తప్పనిసరిగా చర్చించవలసి వస్తున్నది.

పప్పు ధాన్యాల పోషక విలువలు:

భారత్‌లో పప్పు ధాన్యాలు లేని గృహాలు ఉండవు. కంది, పెసర, మినుము, శనగ, సోయా చిక్కుడు, అలసందలు లాంటి పప్పు ధాన్యాలు మన వంటల్లో విరివిగా కనిపిస్తాయి. పప్పు కూరలు, మొలకలు (స్ప్రౌట్స్), చిరుధాన్యాలు కలిపి వాడితే మరింత ప్రయోజనం ఉంటుందని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. పలు రకాలైన పప్పు వంటలను విధిగా తీసుకోవాలి. పప్పు ధాన్యాల్లో మాంసకృత్తులు, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ ఏ), ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు(ఫైబర్), ఆంటీ ఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. అదే విధంగా కొలెస్టరాల్, సంతృప్త కొవ్వులు చాలా తక్కువగా ఉంటాయి. మధుమేహం/గుండెపోటు/పక్షవాతాలకు అడ్డుకట్ట వేయడం, జీర్ణ క్రియ మెరుగుపడడం, శక్తి విడుదల, రక్తనాళాలను శుద్ధి చేయడం, ఎముకల పటిష్టత పెరగడం, రోగనిరోధకశక్తి పెరగడం, క్యాన్సర్ నివారించబడడం, చెడు కొలెస్టరాల్‌ను తగ్గించడం, వెన్నుపూసను బలోపేతం చేయడం లాంటి అనేక ప్రయోజనాలు పప్పు ధాన్యాలతో ఒనగూడుతాయి. పిల్లల నుండి వృద్ధుల వరకు అందరి శారీరక పెరుగుదలకు అవసరమైన మాంసకృత్తులను పప్పు ధాన్యాలు మనకు అందిస్తున్నాయి. నిస్సారం అవుతున్న సాగు భూములను బలోపేతం చేయడంలో పప్పు ధాన్య పంటలు దోహదపడుతున్నాయి. గాలిలోని నత్రజనిని గ్రహించి నెలకు, మొక్కలకు అందించడంలో పప్పు ధాన్యాల పంటలు ఉపకరిస్తున్నాయి. పర్యావరణహిత సూక్ష్మజీవుల అభివృద్ధి, నేలను గుల్లగా మార్చడం, తేమను నిల్వ ఉంచడం, పోషకాలను మొక్కలు స్వీకరించే స్థితికి చేర్చడం, పప్పు పంటల ద్వారా పశుగ్రాసం అందడం, కలుపు తగ్గడం, నేల కోత అదుపు చేయబడడం లాంటి పలు ప్రయోజనాలు పప్పు ధాన్యాల సాగులో ఇమిడి ఉన్నాయి. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 సాధనలో భాగంగా పోషకాహార భద్రత, ఆకలిపై పోరు, ప్రపంచ శాంతి, ఆరోగ్యకర సమాజ స్థాపన, పేదరిక నిర్మూలన లాంటి అంశాలకు ఏకైక మార్గంగా పప్పు ధాన్యాల వినియోగం దోహదపడుతున్నది. సుస్థిర వ్యవసాయం, చవకైన పోషకాహారం,శరీరంలో చక్కరల నియంత్రణ, ఆరోగ్యకర జీర్ణ వ్యవస్థ, సమతుల ఆహారం, రైతులకు సాగు ఆదాయం, పలు రకాల పిండి వంటలు/కూరలు/సూపులు/బియ్యంతో కలిపిన వంటలు/ఆకు కూరలతో వంటలు/స్నాక్స్ లాంటి బహుముఖీల ప్రయోజనాలు కలిగిన పప్పులను మన నిత్య భోజనంలో భాగం చేసుకుందాం, ప్రజారోగ్యానికి పట్టం కడదాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

గత 10 సంవత్సరాలు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలకు ప్రసిద్ధి చెందింది-ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు రాజ్య సభలో పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి బదులిచ్చారు. సభను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, 75వ గణతంత్ర దినోత్సవం దేశ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అని, రాష్ట్రపతి భారతదేశ ఆత్మవిశ్వాసం గురించి ప్రసంగించారని అన్నారు. తన ప్రసంగంలో రాష్ట్రపతి భారతదేశ ఉజ్వల భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేశారని, భారత పౌరుల సామర్థ్యాన్ని గుర్తించారని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. వికసిత భారత్ సంకల్పాన్ని నెరవేర్చడానికి దేశానికి మార్గదర్శకత్వం అందించిన ఆమె స్ఫూర్తిదాయకమైన ప్రసంగానికి రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై 'ధన్యవాద తీర్మానం'పై ఫలవంతమైన చర్చ జరిగినందుకు సభ సభ్యులకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ''రాష్ట్రపతి తన ప్రసంగంలో భారతదేశం అభివృద్ధి చెందుతున్న విశ్వాసాన్ని, ఆశాజనక భవిష్యత్తును, దాని ప్రజల అపారమైన సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు", అని ప్రధాన మంత్రి అన్నారు.

సభ వాతావరణం గురించి ప్రధాని మాట్లాడుతూ, "ప్రతిపక్షాలు నా గొంతును అణచివేయలేవు, ఎందుకంటే ఈ స్వరానికి దేశ ప్రజలు బలం ఇచ్చారు" అని వ్యాఖ్యానించారు. పబ్లిక్ ఫైనాన్స్ లీకేజీలు, 'పెళుసైన ఐదు' మరియు 'విధాన వైకల్యం' మొదలైన సమయాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. దేశాన్ని మునుపటి గందరగోళం నుండి బయటకు తీసుకురావడానికి ప్రస్తుత ప్రభుత్వం చాలా శ్రద్ధతో పనిచేసిందని అన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో, ప్రపంచం మొత్తం భారతదేశానికి 'పెళుసైన ఐదు' మరియు విధాన వైకల్యం వంటి పదాలను ఉపయోగించింది. మా 10 సంవత్సరాలలో - టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో. ఈ రోజు ప్రపంచం మన గురించి అలా మాట్లాడుతుంది", అన్నారు

గత ప్రభుత్వాలు విస్మరించిన వలసవాద మనస్తత్వ సంకేతాలను తొలగించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కూడా ప్రధాన మంత్రి వివరించారు. రక్షణ దళాలకు కొత్త చిహ్నం, కర్తవ్య మార్గం, అండమాన్ దీవుల పేరు మార్చడం, వలసరాజ్యాల చట్టాల రద్దు మరియు భారతీయ భాష ప్రచారం, అనేక ఇతర చర్యలను వివరించారు. స్వదేశీ ఉత్పత్తులు, సంప్రదాయాలు, స్థానిక విలువల గురించి గతంలో ఉన్న న్యూనతాభావాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. వీటన్నింటినీ ఇప్పుడు గంభీరంగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు.

నారీ శక్తి, యువశక్తి, పేదలు, అన్నదాత అనే నాలుగు అతి ముఖ్యమైన వర్గాల గురించి రాష్ట్రపతి ప్రసంగం అంతర్దృష్టిని ఇస్తూ, భారతదేశం ఈ నాలుగు ప్రధాన స్తంభాల అభివృద్ధి, పురోగతి దేశం అభివృద్ధి చెందడానికి దారి తీస్తుందని ప్రధాని పునరుద్ఘాటించారు. 2047 నాటికి వికసిత భారత్‌ను సాధించాలంటే 20వ శతాబ్దపు విధానం పనిచేయదని ప్రధాని అన్నారు.

ప్రధాన మంత్రి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల హక్కులు, అభివృద్ధిని కూడా స్పృశించారు. ఆర్టికల్ 370 రద్దు చేయడం వల్ల జమ్మూ, కాశ్మీర్‌లో దేశంలోని మిగిలిన ప్రాంతాలకు సమానమైన హక్కులు ఈ వర్గాలకు లభిస్తాయని హామీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రంలోని బాల్మీకి వర్గానికి అటవీ హక్కుల చట్టం, అట్రాసిటీ నిరోధక చట్టం, నివాస హక్కులు కూడా 370 ఆర్టికల్ ని రద్దు చేసిన తర్వాతే అమలులోకి వచ్చాయి. రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడాన్ని కూడా ఆయన ప్రస్తావించారు.

బాబా సాహెబ్‌ను గౌరవించే చర్యలను కూడా ప్రధాని ప్రస్తావించారు. గిరిజన మహిళ దేశానికి రాష్ట్రపతి అయిన అంశాన్ని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, గిరిజన వర్గాల అభివృద్ధికి ప్రధాని మోదీ ప్రాధాన్యత తన్చారు. ఈ వర్గాలను బలోపేతం చేసేందుకు పక్కా గృహాలు, ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు పరిశుభ్రత ప్రచారాలు, ఉజ్వల గ్యాస్ పథకం, ఉచిత రేషన్, ఆయుష్మాన్ యోజన వంటి వాటిని ఆయన ప్రస్తావించారు. గత 10 ఏళ్లలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెరిగాయని, పాఠశాలల్లో చేరే వారి సంఖ్య పెరిగిందని, డ్రాపౌట్‌లు గణనీయంగా తగ్గాయని, 1 నుంచి 2కి చేరుకుని కొత్త సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీని స్థాపించామని, ఏకలవ్య సంఖ్యను పెంచామన్నారు. మోడల్ స్కూల్స్ 120 నుంచి 400కి పెరిగాయని.. ఉన్నత విద్యలో ఎస్సీ విద్యార్థుల నమోదు 44 శాతం, ఎస్టీ విద్యార్థుల నమోదు 65 శాతం, ఓబీసీ నమోదు 45 శాతం పెరిగిందని తెలిపారు.

"సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ అనేది కేవలం నినాదం కాదు, అది మోదీ హామీ" అని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. తప్పుడు కథనాన్ని ఆధారం చేసుకుని నిరాశా నిస్పృహలను వ్యాప్తి చేయవద్దని ప్రధాని హెచ్చరించారు. తాను స్వతంత్ర భారతదేశంలో జన్మించానని, తన ఆలోచనలు, కలలు స్వతంత్రంగా దేశంలో వలసవాద మనస్తత్వానికి చోటు లేకుండా ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలలో ఇంతకు ముందు ఉన్న గందరగోళానికి విరుద్ధంగా, ఇప్పుడు బిఎస్ఎన్ఎల్ వంటి సంస్థలు 4జి, 5జి లలో అగ్రగామిగా ఉన్నాయని, హెచ్ఏఎల్ రికార్డులు తయారీని చేస్తోందని మరియు ఆనియాలో అతిపెద్ద హెలికాప్టర్ ఫ్యాక్టరీ కర్ణాటకలోని ఊంఒ అని ప్రధాన మంత్రి అన్నారు. ఎల్ఐసీ కూడా రికార్డు స్థాయిలో షేర్ల ధరలతో దూసుకుపోతోంది. దేశంలో 2014లో 234గా ఉన్న పీఎస్‌యూల సంఖ్య నేడు 254కి పెరిగిందని, వాటిలో చాలా వరకు ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తూ రికార్డు స్థాయిలో రాబడులు ఇస్తున్నాయని ప్రధాని మోదీ సభకు తెలియజేశారు. దేశంలో పిఎస్‌యు ఇండెక్స్ గత సంవత్సరంలోనే రెండు రెట్లు పెరిగింది. గత 10 సంవత్సరాలలో, పిఎస్‌యు నికర లాభం 2004, 2014 మధ్య రూ. 1.25 లక్షల కోట్ల నుండి రూ. 2.50 లక్షల కోట్లకు పెరిగింది. పిఎస్‌యుల నికర విలువ రూ. 9.5 లక్షల కోట్ల నుండి రూ. 17 లక్షల కోట్లకు పెరిగింది.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన తాను ప్రాంతీయ ఆకాంక్షలను బాగా అర్థం చేసుకున్నానని ప్రధాని అన్నారు. 'దేశాభివృద్ధికి రాష్ట్రాల అభివృద్ధి' అనే మంత్రాన్ని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాల మధ్య అభివృద్ధికి ఆరోగ్యకరమైన పోటీ ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాన మంత్రి, పోటీ సహకార సమాఖ్యవాదానికి పిలుపునిచ్చారు.

జీవితంలో ఒకసారి వచ్చే కోవిడ్ మహమ్మారి సవాళ్లపై వెలుగునిస్తూ, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో 20 సమావేశాలకు అధ్యక్షత వహించిన విషయాన్ని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. సవాలును ధీటుగా ఎదుర్కొన్నందుకు మొత్తం యంత్రాంగాన్ని ప్రశంసించారు.

దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించినందున జి20 కీర్తిని అన్ని రాష్ట్రాలకు వ్యాప్తి చేయడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. విదేశీ ప్రముఖులను వివిధ రాష్ట్రాలకు తీసుకెళ్లే విధానాన్ని కూడా ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రాల పాత్రను కొనసాగిస్తూ, ఆకాంక్ష జిల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రధాన మంత్రి రాష్ట్రాలకు క్రెడిట్ ఇచ్చారు. "మా కార్యక్రమం రూపకల్పన రాష్ట్రాలను వెంట తీసుకెళ్తుంది, దేశాలను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లడం" అని ఆయన అన్నారు.

మానవ శరీరంతో దేశం యొక్క పనితీరుకు సారూప్యతను వివరిస్తూ, ఒక రాష్ట్రం వెనుకబడి మరియు అభివృద్ధి చెందని స్థితిలో ఉన్నప్పటికీ, పని చేయని శరీర భాగం మొత్తం శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అదే విధంగా దేశం అభివృద్ధి చెందినదిగా పరిగణించబడదని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు.

పేదరికం నుండి బయటపడిన వారికి ప్రభుత్వ మద్దతును ఎత్తిచూపుతూ, ఉచిత రేషన్ పథకం, ఆయుష్మాన్ పథకం, మందులపై 80 శాతం రాయితీ, రైతులకు ప్రధానమంత్రి సమ్మాన్ నిధి, పేదలకు పక్కా గృహాలు, కుళాయి నీటి కనెక్షన్లు మరియు కొత్త నిర్మాణాలను శ్రీ మోదీ ప్రకటించారు. మరుగుదొడ్లు శరవేగంగా కొనసాగుతాయి. "వికసిత భారత్ పునాదులను బలోపేతం చేయడానికి మోడీ 3.0 ఎటువంటి రాయిని వదిలిపెట్టదు" అని ఆయన అన్నారు.

టాటామని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామబాయి అంబేత్కర్ జన్మదినం

-పేదపిల్లలకు స్నాక్స్ , బిస్కెట్స్,చాక్లెట్స్ పంపిణి

రంగారెడ్డి ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం గుంటి జంగయ్య కాలనీ, ఓఖఖూ ప్రైమరీ స్కూల్ లో రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేత్కర్ సతీమణి రామబాయి అంబేత్కర్ జన్మదినం పురస్కరించుకొని టాటామని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో సుమారు 100 మంది పేదపిల్లలకు స్నాక్స్ , బిస్కెట్స్,చాక్లెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా టాటామని చారిటబుల్ ట్రస్ట్ చర్మెన్ కాకుమాను జ్యోతి మాట్లాడుతూ అంబేత్కర్ సతీమణి రామబాయి అంబేత్కర్ వారు దేశానికి చేసిన సేవలగురించి. చిన్నతనం లో చదువుకోసం వారు పడిసపాట్లను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమం లో సభ్యులు ప్రేమ లత, జగదాంబ, అన్నపూర్ణ, కవిత, ఉష ప్రవీణ్,జగదీశ్ తో పాటు పాట శాల ఉపాధ్యాయులు పాల్గొంటారు.

టాటా నగర్‌లో ప్లాస్టిక్ గోడౌన్ లో భారీ అగ్నిప్రమాదం.. భారీగా ఆస్తి నష్టం

రంగా రెడ్డి ఫిబ్రవరి 8(ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. టాటా నగర్ లోని ఓ ప్లాస్టిక్ గోడౌన్ లో చెలరేగిన మంటల తో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది ఈ సంఘటన స్థానికులను తీవ్ర భయాందోళనకు గురి చేసింది. మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టాటా నగర్ లో ఉన్న ఓ ప్లాస్టిక్ గోడౌన్ లో ఉన్నట్లుండి మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలు వ్యాపించి మంటలు పక్కనే ఉన్న మరో ఫ్యాక్టరీకి అంటుకోవడంతో భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన మైలార్దేవుల్లి పోలీసులు అగ్నిమాపక సిబ్బందిని రప్పించి మంటలు అర్పి వేయించారు. షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదం నేపథ్యంలో దట్టమైన పొగలు వ్యాపించడంతో బాబుల్ రెడ్డి నగర్ పరిసర ప్రాంతం లోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

శివ బాలకృష్ణ అక్రమాస్తుల చిట్టా చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే

-మరికొందరు అరెస్టయ్యే అవకాశం..

హైదరాబాద్, ఫిబ్రవరి 08 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: అవినీతి సొర చేప, తిమింగలం.. ఈ పదాలేవీ హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణకు సరిపోవంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే.. అతగాడి అక్రమాస్తుల చిట్టా చూస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే. అక్రమాస్తుల కేసులో శివ బాలకృష్ణను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు తాజాగా అతన్ని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. కేసుకు సంబంధించిన వివరాలను కోర్టులో సబ్మిట్ చేయగా.. శివ బాలకృష్ణకు 14 రోజుల రిమాండ్ పొడగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. దాంతో శివ బాలకృష్ణను చంచల్ గూడ జైలుకు తరలించారు ఏసీబీ అధికారులు. అంతకు ముందు శివ బాలకృష్ణను ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచారు. ఇదిలాఉంటే.. హెచ్ఎండీయే మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ ఆస్తుల వివరాలపై ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర సంచలన ప్రకటన చేశారు. ఇప్పటి వరకు మొత్తం రూ. 250 కోట్ల అక్రమాస్తులు గుర్తించామన్నారు. అలాగే ఆయనకు సంబంధించి 214 ఎకరాల భూమిని, 29 ప్లాట్లను గుర్తించినట్లు వెల్లడించారు అధికారులు. శివ బాలకృష్ణకు తెలంగాణతో పాటు వైజాగ్ లోనూ ప్లాట్స్ ఉన్నాయని తెలిపారు. 19 ఓపెన్ ప్లాట్లు, 7 అపార్ట్మెంట్ ఫ్లాట్స్, 3 విల్లాలు ఉన్నాయని ఏసీబీ జాయింట్ డైరెక్టర్ సుధీంద్ర తెలిపారు.

మరికొందరు అరెస్టయ్యే అవకాశం..

ఈ కేసులో మరో ముగ్గురిని అరెస్ట్ చేసే అవకాశం ఉందని సుధీంద్ర తెలిపారు. అధికారుల పాత్రపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నామన్నారు. హెచ్ఎండీయేలో కీలక ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. లాకర్స్ లోను భారీగా బంగారం, పత్రాలు గుర్తించామని చెప్పారు. రియల్ ఎస్టేట్ కంపెనీలలో పెట్టుబడులపై వెరిఫై చేస్తున్నామని సుధీంద్ర తెలిపారు

వైస్సార్‌సీపీకి 'బిగ్ స్ట్రోక్'...కందుకూరు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి పార్టీకి గుడ్‌బై

-టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం.. నారా లోకేశ్‌తో భేటీ

కడప ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ అధికార వైస్సార్‌సీపీకి వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా మరో 'బిగ్ స్ట్రోక్' తగలబోతోంది. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి వైసీపీకి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ మేంకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారు.

కాగా ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల వేడి పెరిగింది. జమ్మలమడుగు వైసీపీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నేత దేవగుడి నారాయణ రెడ్డి మండిపడ్డారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి డబ్బు సంచులతో నాయకులు చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. భూపేష్ రెడ్డి నాయకత్వంలో జమ్మలమడుగులో టీడీపీ విజయం వైపు అడుగులు వేస్తోందని దీమా వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ భూబాధితులకు వైసీపీ ప్రభుత్వం న్యాయం చేయలేకపోయిందని పేర్కొన్నారు. జమ్మలమడుగు వైసీపీ నేతలు టీడీపీలో చేరడానికి సిద్ధమయ్యారని చెప్పారు.

తరచూ రక్తదానం ఇవ్వటం వలన క్యాన్సర్ ముప్పు తప్పుతుంది

- మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రక్తదానం చేయడానికి కావలసింది ఆర్థిక స్తోమత కాదు, తోటి వారిని ఆదుకోవాలని ఆలోచన అని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి అన్నారు. . ప్రకాష్ నగర్ కాలనీలో మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా లిల్లీ మేరి మాట్లాడుతూ రక్తదానం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని రక్తదానం చేసిన ప్రతిసారి ముగ్గురు బాధితుల ప్రాణాలను మనం కాపాడినట్లే అని, తరచూ రక్తదానం ఇవ్వటం వలన క్యాన్సర్ ముప్పు తప్పుతుంది అని, సంవత్సరంలో ఒక్కసారైనా ఇస్తే గుండెపోటు ముప్పు 88% మేర తగ్గించుకోవచ్చు అని, రక్తంలో ఉండే అధిక శాతం ఇనుము వల్ల రక్తనాళాలు పూడికపోయి గుండెపోటు ముప్పు ఉంటుంది అని, రక్తదానముతో ఈ ఇనుము నిల్వలు తగ్గుతాయి అని తద్వారా కాలేయము ఆరోగ్యముగా బాగుంటుంది అని, ఎముక మజ్జ కొత్త ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేస్తుంది అని, ఒక్కసారి రక్తదానం చేయడం వలన 650 కిలో క్యాలరీలు తగ్గుతారని, ఈ ప్రక్రియ ద్వారా శరీర బరువు అదుపులోకి వస్తుంది అని,ఆరోగ్యంతో పాటు మానసిక ఆనందం కలుగుతుంది. కాబట్టి ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని మదర్ మేరి చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లిల్లీ మేరి కోరారు.

అంతర్జాతీయ విమానాశ్రయం తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. రూ. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి జరుగుతోంది. అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మల్టీ లెవల్ పార్కింగ్, విశ్రాంతి గదులు, రూఫ్ టాప్ రైల్వే ట్రాప్ ప్లాట్ ఫారమ్స్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. చాలా తక్కువ సమయంలో వేగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు జరుగుతున్నాయన్నారు. ఎయిర్ పోర్ట్ తరహాలో కొత్త స్టేషన్ రూపుదిద్దుకుంటుందని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేస్తున్నారన్నారు. 2025 నవంబర్ నాటికి పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ పనులు శరవేగంగా సాగుతున్నాయని, అది కూడా త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్ పూర్తయితే ఆ ప్రాంతాల దగ్గర కొత్త రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ 22 లిఫ్టులు 30కి పైగా ఎస్కలేటర్లు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు నేరుగా స్టేషన్‌లోకి రావడానికి బయటికి వెళ్ళడానికి గగనతలం నుండే ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు.

శ్రీ కమలాకర ఛారిటబుల్ ట్రస్టు
కమలాకర లలిత కళాభారతి
రిజిస్టర్డు నెం.511/90
సాంఘిక - సాహిత్య - సాంస్కృతిక - ఆధ్యాత్మిక సేవా సంస్థ
గోఖలే నగర్, రామంతాపూర్, హైదరాబాదు - 500 013
ఫోన్ : 7675955208, 8309281780
ఆత్మీయమ్
నెల నెలా సాహిత్య పరిమళాలు ఈ నెల
భారత కోకిల డా. సరోజినీ నాయుడు గారి
జయంతి వేడుకలు
తేది: 13-02-2024, మంగళవారం, సా. 5.30 గం.ల ముందే. వేదిక : లలిత కళా వేదిక, శ్రీ త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి, హైదరాబాద్.
సరోజినీ నాయుడు పురస్కార స్వీకర్తలు
ప్రముఖ రచయిత్రులు
శ్రీమతి ఇంద్రగంటి జానకీ బాల గారు
శ్రీమతి పులిగడ్డ విజయలక్ష్మి గారు
శ్రీమతి శైలజామిత్ర గారు
ముఖ్య అతిథి : జస్టిస్ రాధారాణి గారు జడ్జి, హైకోర్టు, హైదరాబాద్
సభాధ్యక్షులు : డా. పి.మధుసూదన రావు గారు పూర్వ డైరెక్టరు, దూరదర్శన్ కేంద్రం
సభా సమన్వయం : ఆచార్య టి

ప్రభుత్వం రవాణా వ్యవస్థతో సహా సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడానికి చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:దేశీయ ఉత్పత్తి మరియు వాణిజ్యంలో మెరుగైన సామర్థ్యం కోసం సరఫరా వ్యవస్థ మరియు సమర్థవంతమైన రవాణా యొక్క ప్రాముఖ్యత గురించి ప్రభుత్వానికి తెలుసు.

ఈ విషయంలో, రవాణా పర్యావరణ వ్యవస్థతో సహా సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడానికి భారత ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. 13 అక్టోబర్ 2021న మల్టీమోడల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్లానింగ్ కోసం 'మొత్తం ప్రభుత్వ విధానం'తో పీ ఎం గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ ఎం పీ) ప్రారంభించబడింది. పీ ఎం గతి శక్తి ఎన్ ఎం పీ అనేది జీఐఎస్ - ఆధారిత ప్లాట్‌ఫారమ్, ఇది రోడ్లు, రైల్వే లైన్‌లు, పోర్ట్‌లు, అంతర్గత జలమార్గాలు, టెలికాం లైన్లు, పవర్ లైన్‌లు మొదలైన వాటికి చెందిన మౌలిక సదుపాయాల యొక్క సమాచారాన్ని ఒకే ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేస్తుంది మరియు మల్టీమోడల్ రవాణా కోసం సమగ్ర ప్రణాళికను అనుమతిస్తుంది.

పీ ఎం గతి శక్తి ఎన్ ఎం పీ కి అనుబంధంగా, మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ టెక్నాలజీల స్వీకరణతో సహా సమగ్ర లాజిస్టిక్స్ యాక్షన్ ప్లాన్స్ (క్లాప్) యూనిఫైడ్ లాజిస్టిక్స్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫారమ్ (యూలిప్) మరియు లాజిస్టిక్స్ డేటా బ్యాంక్ (ఎల్ డీ బీ) ద్వారా రవాణా రంగంలో ప్రక్రియలను క్రమబద్ధీకరించడం ద్వారా సేవలలో సమర్థత కోసం నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ (ఎన్ ఎల్ పీ) 17 సెప్టెంబర్ 2022న ప్రారంభించబడింది. యూలిప్ మంత్రిత్వ శాఖలలో 33 రవాణా సంబంధిత డిజిటల్ సిస్టమ్‌లను అనుసంధానిస్తూ, ఎల్ డీ బీ ఎక్సిం కంటైనర్‌లను ట్రాక్ చేయడానికి మరియు ట్రేస్ చేయడానికి పనిచేస్తుంది.

అదనంగా, దేశంలో పెట్టుబడులు మరియు తయారీని ప్రోత్సహించడానికి సరళీకృత ఎఫ్‌డిఐ విధానం, కీలక రంగాలలో పిఎల్ఐ పథకాలను ప్రవేశపెట్టడం, కార్పొరేట్ పన్ను తగ్గింపు, వ్యాపార నిబంధనల అమలు భారం తగ్గింపు చర్యల ద్వారా వ్యాపారం, మేక్ ఇన్ ఇండియా, ఒక జిల్లా ఒక ఉత్పత్తి చొరవ, ఇతర వ్యాపార సంస్కరణలతో పాటు జిల్లాగా ఎగుమతి కేంద్రంగా చొరవ విదేశీ వాణిజ్య విధానం 2023 వంటి అనేక సంస్కరణలు చేపట్టబడ్డాయి. ఇంకా, ప్రస్తుతం ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఎఫ్ టీ ఏ లు) ప్రిఫరెన్షియల్ నిబంధనలపై తయారీ రంగానికి సరఫరాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను నిర్ధారిస్తాయి.

భారతమాల మరియు సాగరమాల, ఎగుమతుల కోసం వాణిజ్య మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటు మరియు పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి మొదలైన కార్యక్రమాలు కూడా సమగ్ర మౌలిక సదుపాయాల ప్రణాళికను సులభతరం చేయడానికి మరియు దేశ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడానికి చేపట్టబడ్డాయి.

అంతర్జాతీయ స్థాయిలో, ఇతర వాటితో పాటు, జివిసిలలో సుదృఢత్వాన్ని పెంపొందించడానికి కీలకమైన రంగాలు మరియు ఉత్పత్తులకు అవకాశాలను గుర్తించడంలో సహాయపడే భారత ప్రభుత్వం కూడా సంతకం చేసిన 'జి20 జెనరిక్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ మ్యాపింగ్ జివిసి' వంటి కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా, ఇండో-పసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్‌వర్క్ ఫర్ ప్రాస్పిరిటీ అగ్రిమెంట్ ఫర్ సప్లై చైన్ (14 సభ్య దేశాల చొరవ) మరియు అంతర్జాతీయ భాగస్వామ్యాల ఆధారంగా సామూహిక, దీర్ఘకాలిక సుదృఢ సరఫరా వ్యవస్థలను నిర్మించడానికి జపాన్ మరియు ఆస్ట్రేలియాతో సప్లై చైన్ రెసిలెన్స్ ఇనిషియేటివ్ లో భాగం కావడం వంటి కార్యక్రమాలను చేపట్టింది.

కేంద్ర వాణిజ్యం మరియు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియా పటేల్ ఈ సమాచారాన్ని ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం లో అందించారు.

రోబోటిక్ అన్వేషణకై భావగ్రహణం, సాధ్యాసాధ్య అధ్యయనాలు దశలో ఉందన్న కేంద్ర మంత్రి డా. జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:ఇస్రో అభివృద్ధి చేయనున్న భారతీయ అంతరిక్ష స్టేషన్ (బిఎఎస్ - స్థావరం) ప్రతిపాదిత కన్ఫిగరేషన్ (ఆకృతీకరణ/సముగ్రాకృతి) భావగ్రహణ దశలో ఉందని, ఇందులో మొత్తం నిర్మాణ శైలి, సంఖ్య, మాడ్యూళ్ళ రకం, డాకింగ్ పోర్టులు తదితరాలను అధ్యయనం చేస్తున్నారని లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ కేంద్ర స్వతంత్ర సాంకేతిక శాఖ (ఇండిపెండెంట్ ఛార్జి) సహాయమంత్రి, పిఎంఒ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణు ఇంధనం, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు.

అంతరిక్ష స్టేషన్‌ను 2035 నాటికి ఏర్పాటు చేసే దిశగా, ఇస్రో భారతీయ అంతరిక్ష స్టేషన్ (బిఎఎస్) సమగ్రాకృతిపై పని చేస్తోందని, ఈ స్టేషన్‌ను దశల వారీగా కూర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారని డా. జితేంద్ర సింగ్ వెల్లడించారు. ఇందు కోసం, విభిన్న మాడ్యూళ్ళు, వాటి సంబంధిత ప్రయోగాలను సాకారం చేయడం కోసం భావి రోడ్‌మ్యాప్‌ను రూపొందిస్తున్నారు.

చంద్రునిపై శాంపుళ్ళ సేకరణ, తిరిగి రావడంతో పాటు ఆర్బిటర్లు (కక్ష్యలో తిరిగేవి), ల్యాండర్‌లు, రోవర్‌ల ద్వారా చంద్రుని మరింత రోబోటిక్ అన్వేషణ కోసం సాధ్యాసాధ్య అధ్యయనాలు చేపట్టడంతో పాటు, భారత భవిష్య చంద్ర అన్వేషణ మిషన్‌ల కోసం రోడ్‌మ్యాప్ సంభావ్యత అధ్యయనాల దశలో ఉందని మంత్రి చెప్పారు.

సాధ్యాసాధ్యాల అధ్యయనాలు పూర్తయిన తర్వాత, తగిన దశలో అధికారిక ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదనను ఉంచి తర్వాత అంతరిక్ష స్టేషన్ ఏర్పాటు కోసం నిధుల కేటాయింపును కోరనున్నట్టు ఆయన వివరించారు.

అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించి వ్యాపారాన్ని సులభతరం చేసే కార్యక్రమాలను సమన్వయం చేస్తున్న డిపిఐఐటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:పరిశ్రమల ప్రోత్సాహం మరియు అంతర్గత వాణిజ్య విభాగం (డిపిఐఐటీ) అనువైన వ్యాపార వాతావరణాన్ని సృష్టించే లక్ష్యంతో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద కార్యక్రమాలను సమన్వయం చేయడానికి నోడల్ విభాగంగా ఏర్పాటు చేయబడింది. వ్యాపారాన్ని సులభతరం చేయడంలో డిపిఐఐటీ తీసుకున్న కొన్ని చర్యలు క్రింది విధంగా ఉన్నాయి:

ప్రపంచ బ్యాంక్ దానిని నిలిపివేయడానికి ముందు అక్టోబర్, 2019లో ప్రచురించబడిన ప్రపంచ బ్యాంక్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ (డిబిఆర్), 2020లో భారతదేశం 63వ స్థానంలో ఉంది. డిబిఆర్‌లో భారతదేశ ర్యాంక్ 2014లో 142వ స్థానంలో ఉండగా 2019 నాటికి 63వ ర్యాంకుకి మెరుగుపడింది. 5 సంవత్సరాల వ్యవధిలో 79 ర్యాంక్‌ల జంప్‌ను నమోదు చేసింది.

వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక (బిఆర్ఏపి)కు చెందిన డైనమిక్ సంస్కరణ కార్యక్రమానికి డిపిఐఐటీ నాయకత్వం వహిస్తోంది, ఇందులో దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు నియమించబడిన పారామితులపై అమలు చేసిన సంస్కరణల ఆధారంగా అంచనా వేయబడతాయి. సంస్కరణల దృష్టి ఇప్పటికే ఉన్న నిబంధనలు మరియు ప్రక్రియలను క్రమబద్ధీకరించడం మరియు అనవసరమైన అవసరాలు మరియు విధానాలను తొలగించడం వంటివి ఉన్నాయి. బిఆర్ఏపి ఇన్ఫర్మేషన్ విజార్డ్, సింగిల్ విండో సిస్టమ్స్, ఆన్‌లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టమ్, ఇన్‌స్పెక్షన్ రిఫార్మ్, లేబర్ రిఫార్మ్‌లు మొదలైన సంస్కరణ రంగాలను కవర్ చేస్తుంది. బిఆర్ఏపి కసరత్తు వారి వ్యాపార వాతావరణాన్ని మెరుగుపరచడంలో రాష్ట్రాలు/యూటీలలో పోటీని పెంచడంలో నాలెడ్జ్ బేస్ నిర్మించడంలో సహాయపడింది.

పౌరులు మరియు వ్యాపార కార్యకలాపాలపై భారాన్ని తగ్గించే కార్యక్రమాల కోసం డిపిఐఐటీ మంత్రిత్వ శాఖలు/డిపార్ట్‌మెంట్లు మరియు రాష్ట్రాలు/యూటీలతో కూడా సమన్వయం చేసుకుంటుంది. ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం మంత్రిత్వ శాఖలు/రాష్ట్రాలు/యూటీల అంతటా వ్యాపారాన్ని మరియు పౌరుల ఇంటర్‌ఫేస్‌లను సరళీకృతం చేయడం, హేతుబద్ధీకరించడం, డిజిటలైజ్ చేయడం మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మరియు ఈజ్ ఆఫ్ లివింగ్‌ను మెరుగుపరచడం.

ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదు

-ప్రజలకు నిరాశ మిగిల్చిన గవర్నర్ ప్రసంగం
-బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: హామీల అమలుకోసం ఎదురు చూస్తున్న ప్రజలకు గవర్నర్ ప్రసంగం నిరాశ మిగిల్చిందని



బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఎన్నికల హామీల అమలుపై స్పష్టత లేదని విమర్శించారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై విశ్వాసం కల్పించలేకపోయిందన్నారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500 ఎప్పటి నుంచి ఇస్తారో గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదన్నారు. రైతులకు బోనస్ ఇచ్చే విషయమై ఒక్క మాటా లేదన్నారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధిపై ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇచ్చే విషయాన్నీ ప్రస్తావించలేదన్నారు. గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ గురించి మాత్రమే చెప్పారు. మేనిఫెస్టో అంశాల గురించి ఎక్కడా చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, గవర్నర్ ప్రతిష్ట దిగజార్చిందన్నారు.ప్రజావాణి తుస్సుమన్నదని విమర్శించారు. ప్రజావాణిలో రోజూ సీఎం స్వయంగా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామన్నారు. మొదటి రోజు తరువాత సీఎం మొహం చాటేశారని విమర్శించారు. ప్రజావాణికి రోజుకొక మంత్రి వెళ్తారన్నారు.. అదీ లేకుండా పోయిందన్నారు. ఇప్పుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు దరఖాస్తులు తీసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో కలెక్టర్లు దరఖాస్తులు తీసుకునేవారని వెల్లడించారు. ప్రజావాణి గురించి గర్నవర్‌తో అర్థసత్యాలు చెప్పించారన్నారు.ఆరు గ్యారంటీల్లో 13 హామీలున్నాయని చెప్పారు. మహాలక్ష్మి పథకంలో మూడు చెప్పి ఒక గ్యారంటీ అమలుచేశామని చెబుతారా అని ప్రశ్నించారు. ఆరోగ్య శ్రీ అమలు లోపభూయిష్టంగా ఉన్నందునే గవర్నర్ ప్రసంగంలో చెప్పించలేదన్నారు. నిర్దిష్ట సమయంలో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రైతులకు ఇచ్చిన నాలుగు హామీలు అమలు చేయడం లేదని చెప్పారు. డిసెంబర్ 9న అధికారంలోకి వస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. అయితే ప్రమాణ స్వీకారాన్ని ముందుకు జరిపి.. హామీల అమలును వాయిదా వేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. వంద రోజుల్లో 60 రోజులు పూర్తయ్యాయ, ఇంకా 40 రోజులే ఉన్నాయని గుర్తుచేశారు. మరో పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుంది.. అప్పటివరకు సాగదీసి హామీల అమలు వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తున్నదని విమర్శించారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలు ఎలా అమలు చేస్తారని నిలదీశారు. చిత్తశుద్ధి ఉంటే హామీల అమలు గురించి గవర్నర్ ప్రసంగంలో ఉండేదన్నారు.రూ.500కే గ్యాస్, 200 యూనిట్ల వరకు కరెంట్ గురించి మాత్రమే ప్రస్తావించారని, మిగతా హామీలు వచ్చే ఏడాదిలో చేయలేమని అని చెప్పకనే చెప్పారని వెల్లడించారు. వంద రోజుల్లో అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. రూ.15 వేల రైతుభరోసా ఇస్తామన్నారు, 10 వేల రైతుబంధు కూడా ఇవ్వలేదని చెప్పారు. రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వచ్చే యాసంగి పంటకు అయినా బోనస్ ఇస్తామని చెబుతారని ఎదురు చూశాం.. కానీ నిరాశ ఎదురైందన్నారు. రూ. 40 వేల కోట్ల పెట్టుబడిపై వైట్ పేపర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ఊసేలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రారంభించిందని చెప్పారు. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తారన్నారు.. కానీ 7వ తేదీ వచ్చినా జీతాలు పడలేదన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి దారుణం. రెండు, మూడు నెలల నుంచి వారికి జీతాలు లేవన్నారు.

7480 మెగావాట్ల నుంచి 22800 మెగావాట్లకు పెంచనున్నట్టు తెలిపిన కేంద్ర మంత్రి డా॥ జితేందర్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:2031-32 నాటి ప్రస్తుత స్థాపిత అణు విద్యుత్ సామర్థ్యాన్ని 7480 మెగావాట్ల నుంచి 22800 మెగావాట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు బుధవారం వెల్లడించింది.

లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ ఈ ఇంధన వనరులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అణు ఇంధనంతో పాటు ఇతర ఇంధన వనరులను ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు విధానపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ (ఇండిపెండెంట్ ఛార్జి) సహాయమంత్రి, పిఎంఒ, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్లు, అణు ఇంధనం, అంతరిక్ష శాఖల సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ తెలిపారు.

దేశంలో మొత్తం విద్యుదుత్పాదనలో అణు ఇంధన వాటాను పెంచేందుకు, ప్రభుత్వం దిగువన పేర్కొన్న చర్యలు తీసుకుని, శీఘ్ర రీతిలో పది దేశీయ 700 మెగావాట్ల ప్రెజరైజ్డ్ హెవీ వాటర్ రియాక్టర్లు (పిహెచ్ డబ్ల్యుఆర్ - పీడన భారజల రియాక్టర్ల) ఏర్పాటు కోసం సహా పాలనాపరమైన అనుమతులు, ఆర్థిక కేటాయింపులు, సివిల్ లయబిలిటీ ఫర్ న్యూక్లియర్ డ్యామేజ్ (సిఎల్ ఎన్ డి) చట్టం అమలుకోసం అణు విద్యుత్ భారతీయ అణు బీమా పూల్ (ఐఎన్ఐపి), , అణు విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ రంగ కంపెనీల వీలుగా, ఇంధన సరఫరా సహా అణు ఇంధన సహకారం కోసం విదేశాలతో ఒప్పందాలు చేసుకునేందుకు అణు ఇంధన చట్టంలో సవరణలు చేపడుతున్నట్టు డా. జితేందర్ సింగ్ వివరించారు.

దక్షిణాది రాష్ట్రాలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు..

-బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా?
-నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా?
-దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉంది

ఢిల్లీ, ఫిబ్రవరి 08 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో జరిగే చివరి సమావేశాలు కావడంతో దేశాభివృద్ధి సహా, పొలిటికల్ అంశాలను సైతం టచ్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. ఇవాళ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. కాంగ్రెస్ తీరును తూర్పారబట్టడంతో పాటు దక్షిణాది రాష్ట్రాలపైనా మాట్లాడారు. నిధులు రావడం లేదని ఢిల్లీలో ఒక రాష్ట్రం ధర్నాకు దిగడం తనకు బాధకలిగించిందని ప్రధాని మోదీ అన్నారు. తమకు రాష్ట్రాలపై వివక్ష లేదన్నారు. దక్షిణ భారతం కావాలని ధర్నా చేస్తారా? అని ప్రశ్నించారు. 'బొగ్గు తమ రాష్ట్రంలో ఉంది.. మేమే వాడుకుంటామంటే ఎలా? నదులు మా రాష్ట్రంలో ఉన్నాయి మేమే వాడుకుంటామంటే కుదురుతుందా? మా రాష్ట్రం.. మా ట్యాక్స్ అంటారు.. ఇదక్కడి వితండవాదం. దేశం అంటే దేహం లాంటిది.. అన్ని ప్రాంతాలను సమానంగా చేస్తాం. రాష్ట్రాల హక్కులను అన్నిస్థాయిలో కాపాడుతాం' అని స్పష్టం చేశారు.దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. తమకు అన్ని రాష్ట్రాలు సమానమే అని పేర్కొన్నారు.కరోనా ముందు ప్రపంచం ఓడినప్పటికీ భారత్ గెలిచిందన్నారు ప్రధాని మోదీ. ఇందులో రాష్ట్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. దేశం గొప్పదనం ఢిల్లీలో కాదు.. మారుమూల ప్రాంతంలో ఉందన్న ఆయన.. ఈ కారణంగానే జీ20 భేటీలను దేశంలోని అనేక ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. దేశం అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. రాష్ట్రాలకు కావాల్సినన్ని నిధులు ఇస్తామని, ఫెడరలిజానికి తమ మద్దతు ఉంటుందన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇలాగే పనిచేశానని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు ఢిల్లీలో గళమెత్తిన జేడీ

-ప్రధాని మోదీకి అఖిలపక్ష పోరాట కమిటీ లేఖ
-విశాఖ ఉక్కును ప్రైవేటు పరంచేయద్దని ఢిల్లీలో దీక్ష
-ఆర్.ఐ.ఎన్.ఎల్. ని సెయిల్ తో తిరిగి అనుసంధానించాలి

అమరావతి, ఫిబ్రవరి 8: విశాఖ ఉక్కు పరిరక్షణకు ఢిల్లీలో జైభారత్ నేషనల్ పార్టీ గళమెత్తింది. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసింది. ఈ విషయాన్నిజేడీ లక్ష్మీనారాయణ గురువారం మీడియాకు తెలియజేశారు. విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, స్టీల్ ప్లాంట్ కు సొంత గనులను కేటాయించాలని పోరాట కమిటీ ప్రధాని మోదీని కోరింది. ఆర్.ఐ.ఎన్.ఎల్. ని సెయిల్ తో తిరిగి అనుసంధానించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ కి ఆర్.ఐ.ఎన్.ఎల్. గనులు కేటాయించాలని డిమాండు చేసింది. రాష్ట్రీయ ఇస్పాట్ నిగమ్ లిమిటెడ్ (ఆర్.ఐ.ఎన్.ఎల్.)ని వ్యూహాత్మకంగా అమ్మేయాలని ఎకనమిక్ ఎఫైర్స్ కేబినేట్ కమిటీ 2021, జనవరి 27న తీసుకున్న నిర్ణయాన్నివిశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు.

విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అని, ఉక్కు ఉద్యమంలో 32 మంది ప్రాణ త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం 66 గ్రామాలకు చెందిన 16,500 మంది రైతులు 20 వేల ఎకరాల పంట పొలాలను అందించారని తెలిపారు. అప్పట్లో కేంద్రం కేవలం 5 వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టిందని, ఇపుడు విశాఖ ప్లాంట్ విలువ 3 లక్షల కోట్లకు పైగా ఉందని వివరించారు. మొదట్లో 3.2 ఎం.పి.టి.ఎ. ఉత్పత్తితో ఆరంభమై, ఇపుడు 7.3 ఎం.పి.టి.ఎ.కి స్థాయి ఎదిగిందని తెలిపారు. స్టీల్ ప్లాంట్ 55 వేల కోట్ల రూపాయలు ఇప్పటికే డివిడెండ్లు, ట్యాక్స్ ల రూపంలో ఆర్.ఐ.ఎన్.ఎల్ కు అందించిందన్నారు. దేశంలోని అన్ని ఉక్కు కర్మాగారాలకు కేపిటేటివ్ మైన్స్ ఉన్నా, సెయిల్ కి మాత్రం ఆ సౌలభ్యం లేకపోవడంతో విశాఖ ఉక్కు పరిశ్రమ మనుగడకు దెబ్బతగులుతోందన్నారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకుని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలిపివేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రధానికి నివేదించింది.

ఈ లేఖపై జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వి.వి.లక్ష్మీనారాయణతో పాటు, విశాఖ వైఎస్.ఆర్.సిపి. ఎంపీ ఎం.వి.వి.సత్యన్నారాయణ, సిపిఐ కేంద్ర నాయకులు డి.రాజా, సిపిఐఎం కేంద్ర నాయకులు సీతారాం ఏచూరి, ఆంధ్ర మేధావుల సంఘం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, ఐ.ఎన్.టి.యు.సి. జాతీయ కార్యదర్శి రఫీక్, ఆప్ ఆంధ్రప్రదేశ్ ఇన్ చార్జి ఆర్ మణినాయుడు, ఎ.ఐ.సి.సి. ఎస్సీ నాయకుడు రాజేష్ సంతకాలు చేశారు.

గ్లోబల్ వార్మింగ్.. ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో టెంపరేచర్లు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: గ్లోబల్ వార్మింగ్ అంటే ఏంటో తెలిసొచ్చింది. ప్రపంచవ్యాప్తంగా ఏడాది అంతా రికార్డు స్థాయిలో టెంపరేచర్లు నమోదు అయ్యాయి. గడిచిన 12 నెలలూ.. భూభాగం అంతటా 1.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు తాజా రిపోర్టులు వెల్లడిస్తున్నాయి. యురోప్‌కు చెందిన వాతావరణ శాఖ నిపుణులు ఈ నివేదికలను రిలీజ్ చేశారు. ఇది నిజంగా మానవాళికి వార్నింగే అని పేర్కొన్నారు. ఈయూకి చెందిన కొపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ ఈ రిపోర్టును రిలీజ్ చేసింది. 2023 ఫిబ్రవరి నుంచి 2024 జనవరి వరకు నమోదు అయిన ఉష్ణోగ్రతల ఆధారంగా ఈ విషయాన్ని చెప్పారు. 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదు అయినట్లు సీ3ఎస్ పేర్కొన్నది.తుఫాన్లు, కరువు, కార్చిచ్చులతో అన్ని ప్రాంతాల్లోనూ వాతావరణ మార్పులు చోటుచేసుకున్నాయి. ఎల్ నినో వెదర్ ప్రభావం కూడా సముద్రాలపై పడింది. ముఖ్యమంతా పసిఫిక్ మహాసముద్రంలో మార్పులకు కారణమైంది. గ్లోబల్ రికార్డుల ప్రకారం 2023 హాటెస్ట్ ఇయర్‌గా రికార్డు అయ్యింది. 1850 తర్వాత ఆ స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా ఎండలు మండిపోయినట్లు రిపోర్టు ద్వారా వెల్లడైంది.అధిక ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీలు దాటిపోకూడదని 2015లో ప్రపంచదేశాధినేతలు ప్రామిస్ చేసిన విషయం తెలిసిందే. పర్యావరణంలో పెను మార్పులు జరగకుండా ఉండాలంటే టెంపరేచర్లను అదుపులో ఉంచాలని పారిస్‌లో జరిగిన ఆనాటి ఒప్పందంలో నేతలు అంగీకరించారు. కానీ ఆ అగ్రిమెంట్‌కు చేరువగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. సగటున ఏడాదికి 1.5 డిగ్రీల వేడి పెరగడం శోచనీయమని రాయల్ మెటీరియోలాజికల్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ప్రొఫెసర్ లిజ్ బెంట్లే తెలిపారు. ఈ ఏడాది సముద్ర ఉపరితలం కూడా ఎన్నడూలేనంత స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.



దేశంలో బహుళ-రాష్ట్ర సహకార సంఘాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:బహుళ-రాష్ట్ర సహకార సంఘాల (ఎంఎస్ఎస్) చట్టం, 2002 లోని నిబంధనల కింద నమోదు చేసుకున్న సహకార సంఘాలు స్వతంత్ర ప్రతిపత్తి గల సహకార సంస్థలుగా పని చేస్తూ, వాటి సభ్యులకు జవాబుదారీగా ఉంటాయి. ఎంఎస్ సిఎస్‌లు బహుళ-రాష్ట్ర సహకార సంఘాల చట్టం, 2002 లోని నిబంధనలకు, సంఘం ఆమోదించిన ఉపచట్టాల బైలాస్ కింద చేసిన నియమాలకు అనుగుణంగా అనుగుణంగా పని చేస్తాయి.

సమాజం పట్ల బాధ్యత, ఆందోళన అన్నది ఎంఎస్‌సిఎస్ చట్టం 2002 తొలి షెడ్యూల్‌లో పేర్కొన్న సహకార సూత్రాలలో ఒకటి. అది ఈ విధంగా పేర్కొంటుందిః

తమ సభ్యుల అవసరాలపై దృష్టి సారిస్తూ, సహకార సంఘాలు తమ సభ్యులు ఆమోదించిన విధానాల ద్వారా సంఘం నిలకడైన అభివృద్ధి కోసం పని చేస్తాయి.

అంతేకాక, సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ (సిఆర్సిఎస్) కార్యాలయం కోసం ఒక డిజిటల్ పోర్టల్‌ను 06.08.2023న ప్రారంభించడం జరిగింది. తద్వారా, సామర్థ్యాన్ని పెంచడానికి, వ్యాపారం సౌలభ్యతను పెంచి, కాగితరహితంగా హరిత, పర్యావరణ అనుకూల నిబంధనలను ప్రోత్సహించేందుకు స్నేహపూర్వక నియమాలతో ఎంఎస్

వరల్డ్ డిఫెన్స్ షో 2024 పాల్గొనేందుకు రియాద్ సందర్శించిన రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ అజయ్ భట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:భారతదేశం మరియు సౌదీ అరేబియా మధ్య పెరుగుతున్న రక్షణ సంబంధాలకు నిదర్శనంగా రక్షణశాఖ సహాయ మంత్రి శ్రీ అజయ్ భట్ ప్రపంచ రక్షణ ప్రదర్శన (డబ్ల్యూడిఎస్) 2024లో పాల్గొనే భారత ప్రతినిధి బృందానికి అధిపతిగా రియాద్‌కు విచ్చేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ఫిబ్రవరి 04, 2024న ఇది ప్రారంభమైంది. పాల్గొనే కంపెనీల మధ్య అంతర్జాతీయ సహకారానికి కీలక వేదికగా పనిచేస్తున్న రక్షణ సాంకేతికతలో తాజా పురోగతులను ఇది ప్రదర్శిస్తోంది. ఫిబ్రవరి 08, 2024న ముగిసే ఆకట్టుకునే ఈవెంట్‌ను నిర్వహించినందుకు సౌదీ అరేబియా నాయకత్వానికి భారత ప్రభుత్వం తరపున రక్షణశాఖ సహాయమంత్రి తన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫిబ్రవరి 06, 2024న రక్షణశాఖ సహాయమంత్రి సౌదీ అరేబియా రక్షణ మంత్రి ప్రిన్స్ ఖలీద్ బిన్ సల్మాన్ బిన్ అబ్దుల్ అజీజ్ అల్-సౌద్‌తో ప్రదర్శనలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ద్వైపాక్షిక రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించారు. సౌదీ అరేబియా రక్షణ శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఖలీద్ అల్-బయారీతో కూడా శ్రీ అజయ్ భట్ చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక మరియు బహుముఖ రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఆయన చర్చించారు. ఉమ్మడి శిక్షణ వ్యాయామాల పరిధిని పెంచడం, సాంకేతికత బదిలీ మరియు నైపుణ్యం మార్పిడితో సహా పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో సహకారం కోసం మార్గాలను అన్వేషించడంపై ప్రధానంగా చర్చలు జరిగాయి.

అలాగే రక్షణశాఖ సహాయమంత్రి సౌదీ అరేబియా యొక్క జనరల్ అథారిటీ ఫర్ మిలిటరీ ఇండస్ట్రీస్ (జిఏఎంఐ) అహ్మద్ అబ్దుల్ అజీజ్ అల్-ఓహాలీతో సమావేశాన్ని నిర్వహించారు. సముచిత సాంకేతికతలతో పాటు రక్షణ ఉత్పత్తి, పరిశోధన మరియు అభివృద్ధి వంటి విభిన్న రంగాలలో పరస్పర సహకారంతో ముందుకు సాగే మార్గాన్ని వారు చర్చించారు. డబ్ల్యుడిఎస్ 2024 సందర్భంగా సౌదీ అరేబియా మిలిటరీ ఇండస్ట్రీస్ (ఎస్ఏఎంఐ) పెవిలియన్‌ను కూడా సందర్శించారు.

ఈ చర్చల్లో ఇరుపక్షాలు అభివృద్ధి చెందుతున్న భద్రతా రంగం గురించి లోతైన అవగాహనను పంచుకున్నాయి మరియు ప్రాంతీయ భద్రతను పరిరక్షించడంలో బలమైన భాగస్వామ్యం యొక్క పరస్పర ప్రయోజనాలను గుర్తిస్తూ బహుళ రంగాలలో ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని పెంచుకోవాలని నిర్ణయించుకున్నారు. భారతదేశం-సౌదీ అరేబియా భాగస్వామ్యం ప్రాంతీయ స్థిరత్వం మరియు ప్రపంచ భద్రతకు గణనీయంగా దోహదపడుతూ శక్తి నుండి బలానికి ఎదుగుతుందని శ్రీ అజయ్ భట్ విశ్వాసం వ్యక్తం చేశారు.

డిఫెన్స్ షోలో పాల్గొన్న భారతీయ రక్షణ కంపెనీల ప్రతినిధులతో కూడా శ్రీ అజయ్ భట్ సంభాషించారు మరియు వారి అద్భుతమైన అత్యాధునిక సాంకేతికతలు మరియు వినూత్న పరిష్కారాల కోసం వారిని అభినందించారు. భారతీయ రక్షణ సంస్థల భాగస్వామ్యం పాదముద్ర పెరుగుదలకు దోహదం చేయడమే కాకుండా శాశ్వత భాగస్వామ్యాలను ఏర్పరచడం ద్వారా రెండు దేశాలలో రక్షణ పరిశ్రమను మరింత అభివృద్ధి చేస్తుంది.

డబ్ల్యూడిఎస్ 2024 సందర్భంగా శ్రీ అజయ్ భట్ మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ మరియు దాని స్థానిక భాగస్వామి మధ్య ఒక అవగాహన ఒప్పందంపై జరిగిన కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. సౌదీ అరేబియాలోని ప్రముఖ భారతీయ మరియు సౌదీ వ్యాపార ప్రముఖులతో జరిగిన బిజినెస్ నెట్‌వర్కింగ్ ఈవెంట్‌కు కూడా ఆయన హాజరయ్యారు.

భారతదేశం యొక్క 'ఆత్మనిర్భర్ భారత్' మరియు సౌదీ అరేబియా యొక్క 'విజన్ 2030' రెండు పక్షాలకు పరస్పర ప్రయోజనకరమైన జాతీయ కార్యక్రమాలు. రెండు కార్యక్రమాలు సాంకేతిక పురోగతులు, స్వదేశీ సామర్థ్యాలు మరియు విజ్ఞాన భాగస్వామ్యానికి ప్రాధాన్యతనిస్తాయి. రెండు వైపులా హైలైట్ చేసినట్లుగా ఈ రంగాలలో ముఖ్యంగా సహ-అభివృద్ధి మరియు రక్షణ సాంకేతికతల ఉమ్మడి ఉత్పత్తిలో సహకారానికి అపారమైన సంభావ్యత ఉంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాల యొక్క స్వాభావిక బలాన్ని పునరుద్ఘాటించింది. సహకారం కోసం కొత్త మార్గాలను తెరిచింది మరియు సురక్షితమైన మరియు సుసంపన్నమైన భవిష్యత్తు కోసం భాగస్వామ్య కట్టుబాట్లను పటిష్టం చేసింది.

ఇన్నర్ లాబీలో ఉన్న ప్రతిపక్ష నేత కార్యాలయం ఔటర్ లాబీలోకి మార్పు

- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అసెంబ్లీలో ప్రతిపక్ష నేత కేసీఆర్ ఛాంబర్‌ను కాంగ్రెస్ సర్కార్ మార్చేసింది. ఏళ్ల తరబడి ప్రతిపక్ష నేతకు ఇస్తున్న కార్యాలయాన్ని కాకుండా చిన్న రూమ్‌ను కేటాయించింది. మొదటి అసెంబ్లీ సమావేశాల్లో కేటాయించిన ఛాంబర్‌ను రెండో సమావేశాల్లోపే మార్చేసింది. ఇన్నర్ లాబీలో ఉన్న ప్రతిపక్ష నేత కార్యాలయాన్ని ఇప్పుడు ఔటర్ లాబీలోని చిన్న గదిలోకి మార్చేసింది. ఈ విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్ ఛాంబర్‌ను మార్చారంటూ అసెంబ్లీ లాబీలో చర్చ జరుగుతోంది.కాగా.. 39 మంది ఎమ్మెల్యేలు ఉన్న ప్రతిపక్ష నేతకు చిన్న గదిని కేటాయించడంపై బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. గతంలో ఉన్న ప్రతిపక్ష కార్యాలయం కంటే ఇప్పుడు ఇచ్చినది చాలా చిన్నదిగా ఉన్నదని అన్నారు. ప్రతిపక్ష నేతను అవమానించేలా ప్రభుత్వ చర్య ఉందని విమర్శించారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

వైసీపీ నాయకుల అక్రమార్జనకు అడ్డాలుగా ఇసుక రీచ్‌లు.. జేసీ ప్రభాకర్ రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 8:ప్రకృతి వనరులను దోచుకొని దాచుకోవడమే వైకాపా ప్రభుత్వ పెద్దలు పనిగా పెట్టుకున్నారని, ఇసుక రీచులు వారి అక్రమార్జనకు అడ్డాలుగా మిగులుతున్నాయని తాడిపత్రి మున్సిపల్ చెర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపులో భాగంగా గురువారం యల్లనూరు మండలం తిరుమలాపురం గ్రామ సమీపంలో వున్న చిత్రావతి నదిలో అనుమతులు లేకుండా అనధికారికంగా తరలిపోతున్న ఇసుక రీచ్ ను తాడిపత్రి మున్సిపల్ చెర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులు శ్రీనివాసులరెడ్డి మోహన్ నాయుడు, కులశేఖర్ రెడ్డి, సుబ్బరాయుడు, రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, పెద్దిరెడ్డి, రత్నమయ్య, తదితర పార్టీ కార్యనిర్వహక కార్యదర్శులు పరిశీలించారు.

జేసీ ప్రభాకర్ రెడ్డితో కలిసి ఇసుక రీచ్ వద్ద ధర్నా చేస్తారని తెలిసి ముందురోజు ఇసుక రీచ్ ను ఆపేయడం జరిగింది. అయినా తాడిపత్రి మున్సిపల్ చెర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మండల రైతుల పిలుపు మేరకు ఇసుక రిచ్ ప్రాంతాన్ని పరిశీలించి ఇసుక అక్రమ తరలింపుపై వైసీపీ నాయకులు, ఎమ్మెల్యేపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ? భవన నిర్మాణాలకు ట్రాక్టర్ ఇసుక ఇవ్వకుండా కార్మికులకు ఉపాధిని దూరం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేదలకు ఇసుక కష్టాలు తప్పడం లేదని, అదే వైకాపా నాయకులకు మాత్రం దోపిడీకి దారులు తెరవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

సామాన్యులు ట్రాక్టర్ ఇసుకను తరలిస్తే చట్టాలతో చుక్కలు చూపే పోలీసులు, పెద్దలు దర్జాగా పట్టపగలు పెద్దపెద్ద యంత్రాలతో, టిప్పర్లలో ఇసుకను తరలిస్తున్నా వారి కళ్ళకు కనిపించకపోవడం, చెవులకు వినిపించకపోవడం చూస్తే న్యాయస్థానాల్లో న్యాయదేవతకు నల్ల రిబ్బన్ కట్టిన చందంగా ఉందన్నారు.

రీచ్ పరిశీలనలో భాగంగా ఇసుక తరలింపు చూసిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నదికి ఇరువైపులా పలు గ్రామాల రైతుల బోరు బావులు వందల కొద్ది వున్నాయి. రానున్న వేసవిలో త్రాగునీటితో పాటు సాగునీటి కష్టాలు నెలకొనే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇసుక రీచ్ లను సందర్శించాలని డిమాండ్ చేశారు. ఇసుక దందా చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అక్రమ రీచ్ లతో నదిలో రైతులు తోటలకు గ్రామాలకు త్రాగునీటి కోసం ఏర్పాటు చేసుకొన్నా పి వి సి పైపు లైన్ లు సైతం ధ్వంసం చేస్తున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రమణారెడ్డి, నారాయణ స్వామి, భైరవ, రామక్రిష్ణ, పుట్లూరు, యల్లనూరు మండలాల రైతులు పాల్గొన్నారు.

డెయిరీ కోఆపరేటివ్ సొసైటీకి ఆదాయపు పన్ను మినహాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:ఆదాయపు పన్ను చట్టం కింద సహకార సంఘాలకు ఉపశమనం కల్పించేందుకు ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టింది:ఫెడరల్ కోఆపరేటివ్ సొసైటీకి పాలను సరఫరా చేస్తున్న ప్రాథమిక సహకార సంఘం కు ఆదాయపు పన్ను చట్టం, 1961లోని 80పీ ప్రకారం యూనియన్‌ల సొసైటీకి పాల సరఫరాకు సంబంధించి మొత్తం లాభంపై మినహాయింపును క్లెయిమ్ చేయడానికి అర్హత కలిగి ఉంటుంది.

కోటి కంటే ఎక్కువ మరియు ?10 కోట్ల వరకు ఉన్న ఆదాయంపై సహకార సంఘాలపై సర్‌ఛార్జ్ 12% నుండి 7%కి తగ్గించబడింది.

సహకార సంఘాలకు ప్రత్యామ్నాయ కనీస పన్ను రేటు కూడా కంపెనీలతో సమానంగా సహకార సంఘాలకు 18.5% నుండి 15%కి తగ్గించబడింది.

ప్రాథమిక వ్యవసాయ క్రెడిట్ సొసైటీ (పాక్స్) లేదా అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (పీ సి ఎ ఆర్ డీ బీ) ద్వారా డిపాజిట్‌ను తిరిగి చెల్లించే చోట పీ సి ఎ ఆర్ డీ బీ దాని సభ్యునిచే నగదు రూపంలో, అటువంటి రుణం లేదా డిపాజిట్ మొత్తం ?2 లక్షల కంటే తక్కువ ఉన్నట్లయితే, లేదా అటువంటి రుణం పీ ఏ సీ లకు తిరిగి చెల్లించబడుతుంది ఎటువంటి జరిమానా పర్యవసానాలు తలెత్తవు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269 టీ సవరించబడింది . గతంలో ఈ పరిమితి ఒక్కో సభ్యునికి ?20,000గా ఉండేది.

ఇతర గ్రహీతలకు టీ డీ ఎస్ యూ /ఎన్ 194 ఎన్ వర్తింపజేయడానికి సహకార సంఘాలకు నగదు ఉపసంహరణపై టీ డీ ఎస్ యూ కోసం రూ. 1 కోటి పరిమితి నుండి 3 కోట్లకు పరిమితి పెంచబడింది.

సంవత్సరానికి 7% వడ్డీ రేటుతో రైతులకు ?3 లక్షల వరకు స్వల్పకాలిక పంట రుణాలను అందుబాటులో ఉంచడానికి ప్రభుత్వం వడ్డీ రాయితీని అందిస్తుంది మరియు వెంటనే తిరిగి చెల్లించినట్లయితే, అదనంగా 3% వడ్డీ రాయితీ ఇవ్వబడుతుంది మరియు ప్రభావవంతమైన వడ్డీ రేటు 4% వరకు తగ్గుతుంది. 2018-19 సంవత్సరం నుండి, స్వల్పకాలిక పంట రుణంతో సమానంగా స్వల్పకాలిక వర్కింగ్ క్యాపిటల్ రుణాలను (?2 లక్షల/ లబ్దిదారునికి) అందించడానికి భారత ప్రభుత్వం పశుసంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ కోసం కిసాన్ క్రెడిట్ కార్డ్ (కె సీ సీ) పథకాన్ని ప్రవేశపెట్టింది. అటువంటి ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదు.

ఈ సమాచారాన్ని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా నిన్న లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

న్యూ డిల్లీ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రధాని నరేంద్ర మోదీ కులంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఒడిషాలోని ఝార్సుగుడలో రాహుల్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ఓబీసీ క్యాటగిరీలో జన్మించలేదని, గుజరాత్‌లోని తేలి కులంలో ఆయన జన్మించారని చెప్పారు.2000 సంవత్సరంలో ఆ కులాన్ని బీజేపీ ఓబీసీ క్యాటగిరీలో చేర్చిందని అన్నారు. మోదీ సాధారణ కులంలోనే జన్మించారని, స్వతహాగా ఓబీసీ కాదని రాహుల్ ఆరోపించారు. మోదీ ఓబీసీగా జన్మించనందునే ఆయన తన జీవితాంతం కులగణన నిర్వహించేందుకు అనుమతించరని అన్నారు.ఇక రాహుల్ యాత్ర గురువారం ఒడిషా నుంచి చత్తీస్‌ఘడ్‌లోకి ప్రవేశించనుంది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో పాలక కాంగ్రెస్ ఓటమి పాలైన అనంతరం రాహుల్ తొలిసారిగా ఆ రాష్ట్రంలోకి అడుగు పెట్టనున్నారు. ఇక రాహుల్ యాత్ర రాయ్‌ఘఢ్, కోర్బా జిల్లాల మీదుగా సాగుతూ ఫిబ్రవరి 14న బల్‌రాంపూర్ నుంచి జార్ఖండ్‌లోకి ప్రవేశిస్తుంది.

24 గంటల పునరుత్పాదక శక్తిని అందించడానికి గ్రీన్ హైడ్రోజన్ వాడకాన్ని ప్రోత్సహించడానికి త్వరలో ప్రభుత్వ విధానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ లో ప్రతిపాదించిన విధంగా పునరుత్పాదక ఇంధన వాడకాన్ని ఎక్కువ చేయడానికి, గ్రీన్ హైడ్రోజన్ వాడకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. ప్రభుత్వ ప్రాధాన్యత కొనసాగించడానికి,24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడానికి గ్రీన్ హైడ్రోజన్ వాడకాన్ని ప్రోత్సహించడానికి పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ విధి విధానాలు రూపొందిస్తోంది.

24 గంటలూ పునరుత్పాదక ఇంధన సరఫరా కోసం సౌరశక్తి, పవనశక్తి వంటి ఇతర వనరులతో కలిపి గ్రీన్ హైడ్రోజన్ ను ఉపయోగించే అంశాన్ని పరిశీలించడానికి 2424 ఫిబ్రవరి 6న కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ఆర్.కె.సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో ఒక సమావేశం జరిగింది. నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, విద్యుత్ మంత్రిత్వ శాఖ, ఎన్టీపీసీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ కమిషన్, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరా, గరిష్ట విద్యుత్ డిమాండ్ అవసరాలు తీర్చడానికి గ్రీన్ హైడ్రోజన్ ను నిల్వ మాధ్యమంగా ఉపయోగించడం లాంటి వివిధ అంశాలను అధికారులు వివరంగా చర్చించారు. ఇటువంటి ప్రాజెక్టులకు ప్రభుత్వ సహాయాన్ని అందించడానికి వివిధ విధానాలు రూపొందించే అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. మార్కెట్ ధర ,అంగీకరించిన "ఫ్లైక్ ప్రైస్" మధ్య వ్యత్యాసం ఆధారంగా కాంట్రాక్ట్ ఫర్ డిఫరెన్స్ (సిఎఫ్డి) పద్ధతిని పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించారు.

గ్రీన్ హైడ్రోజన్, విద్యుత్ రంగంలో ఆర్థిక, సాంకేతిక పరిజ్ఞానం, ప్రస్తుత, భవిష్యత్ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా ఈ పథకం మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్ర విద్యుత్, నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను, పునరుత్పాదక ఇంధన వ్యయాన్ని తగ్గించి చౌకగా అందించడంలో 24 గంటలూ పునరుత్పాదక శక్తి అవసరం ఉంటుందని మంత్రి చెప్పారు.

ప్రయోగాత్మకంగా అమలు చేసిన ప్రాజెక్టులు సాధించిన విజయాలు ఆధారంగా భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.

పంచాయతీరాజ్ అభివృద్ధి ప్రాజెక్టులకు బడ్జెట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ (ఎంఓపిఆర్) రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ (ఆర్‌జీఎస్ఏ) యొక్క స్కీమ్‌ని అమలు చేస్తోంది. పిఆర్ఐకు ఎన్నికైన ప్రతినిధులు మరియు వారి కార్యకర్తలకు సామాజిక- పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం మరియు అమలు చేయడం వంటి వివిధ అంశాలలో సామర్థ్యాల పెంపుదల మరియు శిక్షణ కోసం సమాజంలోని బలహీన వర్గాలు, మహిళలు మరియు పిల్లలు మరియు ఇతర బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి సహకరిస్తుంది. ఎంఓపిఆర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎల్ఎస్‌డిజి) చొరవ స్థానికీకరణ కింద 'మొత్తం ప్రభుత్వ మరియు కార్యకలాపాలతో వనరులు మరియు కార్యకలాపాల కలయిక ద్వారా థీమ్-ఆధారిత గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడానికి పిఆర్ఐ ప్రతినిధుల సామర్థ్యం పెంపుదల మరియు శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వబడింది. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా సామాజికంగా సురక్షితమైన, మహిళలు మరియు పిల్లల స్నేహపూర్వక గ్రామాలను నిర్ధారించడానికి లింగ సున్నితత్వం మరియు సామాజికంగా సమ్మిళిత అభివృద్ధి కోసం మొత్తం సొసైటీ విధానం అమలు చేయబడుతోంది.

పథకం యొక్క ప్రధాన అంశంగా శిక్షణను అందించడంలో దాని ప్రభావం కోసం ఆర్‌జిఎన్ఏ సంబంధిత పథకం యొక్క మూల్యాంకనంతో పాటు మంత్రిత్వ శాఖ పంచాయతీ అభివృద్ధి సూచిక (పిడిఐ)ను ప్రవేశపెట్టింది. ఇది వివిధ అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో పంచాయతీ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రణాళిక మరియు అమలు పనితీరును అంచనా వేయగలదు.

పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ (ఎంఒపీఆర్) బడ్జెట్‌లో ఆర్‌జీఎన్ఏ పథకం కింద పంచాయతీల కంప్యూటరీకరణ, ఇ-పంచాయత్ పథకంపై మిషన్ మోడ్ ప్రాజెక్ట్ కింద డిజిటల్ సొల్యూషన్‌ల కోసం కేటాయింపులు ఉన్నాయి. వీటితో పాటు అన్ని గ్రామ పంచాయతీలకు ఇ-సేవ డెలివరీని అందించడానికి వీలుగా సార్వత్రిక బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని సాధించడానికి డిజిటల్ ఇండియా, భారత్‌నెట్ ప్రాజెక్ట్‌ను అమలు చేయడం కోసం మంత్రిత్వ శాఖ టెలికమ్యూనికేషన్స్ శాఖతో కలిసి పనిచేసింది.

గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రణాళికలను (జిపిడిపి) రూపొందించి ఆమోదించడానికి గ్రామ పంచాయితీల వాటాదారులు మరియు ఓటర్లందరితో గ్రామ పంచాయతీలు గ్రామసభలు నిర్వహించడంతోపాటు, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు నిర్వహించబడుతున్న ప్రజా ప్రణాళిక ప్రచారాలు (పివిని) గ్రామ పంచాయతీల ద్వారా వార్షిక జీపీడిపిని రూపొందించడానిని ముందు సంవత్సరం అందరు వాటాదారులను సంప్రదిస్తుంది.

నిబద్ధతకు అనుగుణంగా కిల్కారీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది: ప్రొఫెసర్ ఎస్ పి సింగ్ బఘేల్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రులు ప్రొఫెసర్ ఎస్ పి సింగ్ బఘేల్, డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ ఈ రోజు గుజరాత్, మహారాష్ట్రలో స్థానిక భాష (లోకల్ కంటెంట్) లో లబ్ధిదారుల కోసం మొబైల్ హెల్త్ (ఎం-హెల్త్) చొరవ అయిన కిల్కారీ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తల (ఆశా కార్యకర్తలు) పరిజ్ఞానాన్ని విస్తరించడానికి, రిఫ్రెష్ చేయడానికి వారి మొబైల్ ఫోన్ల ద్వారా వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి రూపొందించిన ఉచిత ఆడియో శిక్షణ కోర్సు మొబైల్ అకాడమిని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి రుషికేశ్ పటేల్ కూడా పాల్గొన్నారు.

మానవాళి ప్రయోజనాల కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడంపై ఆధారపడిన డిజిటల్ హెల్త్ ఇండియా కోసం గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా దేశంలో ఆరోగ్య రంగంలో శరవేగంగా పరివర్తన చెందడానికి ఎం-హెల్త్ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమని డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ పేర్కొన్నారు.

'కిల్కారీ' కార్యక్రమాన్ని చేపట్టడంలో ఆరోగ్య సంరక్షణ నిపుణులను, ముఖ్యంగా ఫ్రంట్-లైన్ ఆరోగ్య కార్యకర్తలను ప్రశంసించిన ఆమె, పునరుత్పాదక మాతా, నవజాత శిశు ఆరోగ్య సంరక్షణ గురించి ఐవిఆర్ఎస్ ద్వారా వారపు సేవలు, సకాలంలో అందుబాటులో, ఖచ్చితమైన, సంబంధిత 72 ఆడియో సందేశాలను నిర్దేశిత లబ్ధిదారులకు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్ పి సింగ్ బఘేల్ మాట్లాడుతూ, "భారతదేశం లో ఎవిస్తరిస్తున్న మొబైల్ ఫోన్ వ్యాప్తిని ఉపయోగించుకోవడం ద్వారా ప్రజారోగ్య మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వడానికి , పౌర-కేంద్రీకృత ఆరోగ్య సేవలను బలోపేతం చేయడానికి ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా కిల్కారీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది" అని అన్నారు.

ఆరోగ్యవంతమైన తల్లి మాత్రమే ఆరోగ్యకరమైన బిడ్డను ప్రసవించగలదని, గౌరవ ప్రధాన మంత్రి నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం , శ్రేయస్సును నిర్ధారించే దిశగా అనేక చర్యలు తీసుకుందని ప్రొఫెసర్ బఘేల్ అన్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడంలో భాగస్వాములందరి కృషిని కేంద్ర మంత్రులు అభినందించారు. కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి భాగస్వాముల నుండి సలహాలను ఆహ్వానించారు.

గుజరాత్ ఆరోగ్య మంత్రి శ్రీ రుషికేష్ పటేల్ ఈ రెండు కార్యక్రమాలను ప్రారంభించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గుజరాత్ లో 95 శాతానికి పైగా ప్రసవాలు ఇప్పుడు సంస్థాగతంగా జరుగుతున్నాయని, ఇది తల్లులు, పిల్లలకు సురక్షితమైన ప్రసవాలకు దారితీస్తోందని ఆయన పేర్కొన్నారు.

'కిల్కారీ' ('శిశువు చేసే శబ్దం') అనేది కేంద్రీకృత ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ (ఐవిఆర్) ఆధారిత మొబైల్ ఆరోగ్య సేవ, ఇది గర్భం యొక్క రెండవ త్రైమాసికం నుండి బిడ్డకు ఒక సంవత్సరం వయస్సు వచ్చే వరకు గర్భం, ప్రసవం , శిశు సంరక్షణ గురించి ఉచిత, వారం వారం , తగిన సమయానికి తగిన 72 ఆడియో సందేశాలను నేరుగా కుటుంబాల మొబైల్ ఫోన్లకు అందిస్తుంది.

మహిళ ఎల్ ఎమ్ పి (చివరి రుతుస్రావం) లేదా బిడ్డ పుట్టిన తేదీ (పుట్టిన తేదీ) ఆధారంగా శిశు ఆరోగ్యం (ఆర్ సిహెచ్) పోర్టల్ లో రిజిస్టర్ చేసుకున్న మహిళలు, గర్భిణీ స్త్రీలు, ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను కలిగి ఉన్న తల్లులు తమ మొబైల్ ఫోన్ లకు ముందుగా రికార్డ్ చేయబడిన ఆడియో కంటెంట్ తో కూడిన వీడ్కోల్ కాల్ ను అందుకుంటారు. కిల్కారీ ఆడియో సందేశాలు డాక్టర్ అనిత అనే కల్పిత వైద్యురాలి పాత్ర వాయిస్ రూపంలో ఉన్నాయి.

కిల్కారీ కార్యక్రమం అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కోసం ఎం ఒ హెచ్ ఎఫ్ డబ్ల్యూ ద్వారా నిర్వహించే కేంద్ర సహాయ కార్యక్రమం. సాంకేతికత, టెలిఫోనీ మౌలిక సదుపాయాలు లేదా నిర్వహణ ఖర్చులలో తదుపరి పెట్టుబడిని రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాలు భరించాల్సిన అవసరం లేదు. ఈ సేవ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు , లబ్ధిదారులకు ఉచితం. ఈ కార్యక్రమం ఎం ఒ హెచ్ ఎఫ్ డబ్ల్యూ సెంట్రలైజ్డ్ రిప్రొడక్టివ్ చైల్డ్ హెల్త్ (ఆర్ సి హెచ్) పోర్టల్ తో అనుసంధానించబడింది. ఈ ఎంహెల్త్ సర్వీస్ కు ఏకైక సమాచార వనరు.

మొబైల్ అకాడమి అనేది గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తల (ఆశా) విజ్ఞానాన్ని ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించగా సరైన వివరాలు పేర్కొనలేదని గమనించి తిరిగి అట్టి వివరాలు సేకరించ వలసినదిగా ఆదేశించిందని అన్నారు. ప్రధానంగా దరఖాస్తులో గ్యాస్ ఏజెన్సీ పేరు, కన్స్యూమర్ నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను ప్రజలు సరిగా పొందుపర్చలేదని అన్నారు. అర్హులైన ఏ ఒక్కరు నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం తప్పిదాలను సరిచెయుటకు ప్రత్యేక యాప్ ను రూపొందించిందని తెలిపార

పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్,ర్యాగింగ్,డ్రగ్స్ పై అవగాహన

– ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రికొత్తగూడెం, ఫిబ్రవరి 8 (నేటినిజం ప్రతినిధి) : వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో అవగాహన

కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. సైబర్ క్రైమ్స్ ర్యాగింగ్, డ్రగ్స్ పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల డబ్బును దోచుకోవడానికి వివిధ రకాల మార్గాలను ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. సైబర్ నేరాల బారినపడి ఎవరైనా తమ అకౌంట్ నుండి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే వెంటనే స్పందించి 1930 నంబరుకు ఫోన్ చేసి వివరాలను అందించగలిగితే సైబర్ నేరగాల ఖాతా నుండి ఆ డబ్బును రికవరీ చేయవచ్చిని తెలిపారు. మహిళల కోసం పోలీస్ శాఖ తరపున షీ టీమ్స్, భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు. తెలిసి తెలియక కొంతమంది అమాయకులు ఆన్లైన్లో, మెసేజ్ ల రూపంలో వచ్చిన లింకులను క్లిక్ చేసి తెలియకుండా పోగొట్టుకుంటున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండటమే కాకుండా చుట్టుప్రక్కల వారికి, బంధువులకు కూడా సూచించారు. ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గంజాయికి బానిసలైన యువకులు ఎక్కడెక్కడ అయితే గంజాయి సేవిస్తున్నారో జిల్లా వ్యాప్తంగా అట్టి ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, రవాణా చేసే వారిపైనే కాకుండా గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా నిషేధిత గంజాయి గురించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. సమాచారం తెలియజేసిన వారి వివరాలను గొప్పగా ఉంచుతామని తెలిపారు. స్కూళ్లు,కళాశాలలలో ర్యాగింగ్ పేరుతో ఎవరైనా వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సిఐ పెద్దన్న కుమార్, సుజాతనగర్ ఎస్సై సోమేశ్వర్, కళాశాల యాజమాన్యం వెంకటేశ్వర రావు, లక్ష్మీనారాయణ, సీతారాంప్రసాద్, శ్రీకాంత్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ రైల్వే వ్యవస్థలో 82 వందే భారత్ రైలు సేవలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:ఈ ఏడాది జనవరి 31 నాటికి, విద్యుదీకరించిన బ్రాడ్ గేజ్ (బీజీ) నెట్‌వర్క్ ఉన్న రాష్ట్రాలను కలుపుతూ 82 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ప్రస్తుత రైళ్లను నిలిపివేయడం, వందే భారత్ సహా కొత్త రైళ్లను ప్రారంభించడం అనేది భారతీయ రైల్వేలో నిరంతరం కొనసాగే ప్రక్రియలు. రైళ్ల ట్రాఫిక్, సాధ్యత, వనరుల లభ్యత వంటిపై ఇవి ఆధారపడి ఉంటాయి. రైలు వారీగా, రాష్ట్రాల వారీగా పచ్చే ఆదాయాన్ని నిర్వహించడం కుదరదు.

గోల్డెన్ క్వాడ్రిలేటరల్ (జీక్యూ) ద వికర్ణ మార్గాలను కలిపే దాదాపు 10,981 రూట్ కి.మీ.లు, ఇతర 'బి' మార్గాల్లో రైళ్ల వేగాన్ని గంటకు 130 కి.మీ. పెంచారు. ప్రస్తుత న్యూ దిల్లీ–ముంబై (వడోదర– అహ్మదాబాద్ సహా), న్యూదిల్లీ–హౌరా (కాన్పూర్–లక్నవు సహా) మార్గాల్లో రైళ్ల వేగాన్ని గంటకు 160 కి.మీలకు పెంచే పనులు చేపట్టారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో వందే భారత్ రైళ్ల మొత్తం ఆక్యుపెన్సీ నిష్పత్తి 96.62%.మెరుగైన భద్రత లక్షణాలు, వేగం, మెరుగైన అనుభవ సూచీ, స్వయం చాలిత తలుపులు, రిక్లైనింగ్ ఎర్గోనామిక్ సీట్లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌లో రివాల్వింగ్ సీట్లు, ప్రతి సీటుకు మొబైల్ ఛార్జింగ్ సాకెట్లు వంటి మెరుగైన సౌకర్యాలతో కొత్త వందే భారత్ రైళు ప్రస్తుతం నడుస్తున్నాయి. వీటిలో కవచ్ వ్యవస్థ అమర్చడం జరిగింది.రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణ ఓవ్ ఈ రోజు లోక్‌సభలో ఒక ప్రశ్న ఓకు లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారం అందించారు.

కవ్వాల అడవుల్లో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ బృందం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 8:జన్నారం అటవీ డివిజన్ లోని కవ్వాల పులుల అభయారణ్యంలో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ప్రతినిధులు నేడు పర్యటించారు.. డివిజన్ లోని ఇందన్ పల్లి ,బైసన్ కుంట , గణిశేట్టి కుంట,బర్తన్ పేట బేస్ క్యాంప్ లను,దొంగపల్లి,తపాల్ పూర్ లోని బేస్ క్యాంప్ లను,వాచ్ టవర్లను ఆ బృందం ప్రతినిధులు పరిశీలించింది. బేస్ క్యాంప్ సిబ్బంది, ఫారేస్ట్ సేక్షన్,బీట్ అధికార్లతో ప్రస్తుతం ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అడవులు, వన్యప్రాణుల పరిరక్షణకు చేపట్టబోయే పనులు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వేసవిలో అడవుల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా చూడాలని , వన్యప్రాణులకు నీటి సౌకర్యం కల్పించాలని , అడవులను స్మగ్లర్లనుంచి కాపడడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బృంద సభ్యులు సూచించారు. అభయారణ్యంలో పర్యటించిన బృందం ఇక్కడి అధికారులు చేస్తున్న,చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ ప్రతినిధుల బృందంలో మధ్యప్రదేశ్,అరుణాచల్ ప్రదేశ్ కు చెందిన విశ్రాంత వైల్డ్ లైఫ్ వార్డేన్ లు యోగేశ్, అలోక్ కుమార్ లు ఉన్నారు. వారికి ముందుగా కాళేశ్వరం జోన్ సిఎఫ్,కెటిఆర్ ఎఫ్ డిపిటి శాంతారాం, మంచిర్యాల డిఎఫ్ ఓ శివ్ అశీష్ సింగ్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.. ఆ ప్రతినిధుల వెంట తాళ్లపేట, జన్నారం, ఇందన్ పల్లి ఇంచార్జీ రేంజ్ ఆఫీసర్లు సుష్మారావు, ఎండి హాఫిజోద్దిన్, డిప్యూటి రేంజ్ ఆఫీసర్లు, సేక్షన్, బీట్ ఆఫీసర్లు , బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

సాంప్రదాయ ఇంధనం మరియు క్లీనర్ ఇంధనానికి ఊహాజనిత పథం క్రమబద్ధమైన ఇంధన పరివర్తనకు అవసరం: పెట్రోలియం మంత్రి హర్దీప్ ఎస్ పూరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:కేంద్ర పెట్రోలియం ద సహజవాయువు మరియు గృహనిర్మాణం ద పట్టణ వ్యవహారాల మంత్రి శ్రీ హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ దిగుమతుల మూలాల వైవిధ్యం మరియు గ్యాస్ ధరల విధానంలో మార్పులతో సహా ఈ రంగంలో భారతదేశం యొక్క ఇటీవలి సంస్కరణల కారణంగా ప్రపంచం ధరలు పెరుగుతున్నా కూడా భారతదేశంలో పెట్రోలు మరియు డీజిల్ ధరలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.

ఇండియా ఎనర్జీ వీక్ 2024లో ''ఇండియా ఎనర్జీ వీక్ 2024లో దేశాలు మరియు పరిశ్రమలకు ఇంధన భద్రత కల్పించడం" అనే మంత్రుల బృందంలో కేంద్ర మంత్రి, ఖతార్ ఇంధన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంత్రి సాద్ షెరిదా అల్ కాబీ, సహజ వనరుల మంత్రి విక్రమ్ భరత్ రిపబ్లిక్ ఆఫ్ గయానా, మరియు ఒపెక్ సెక్రటరీ జనరల్ హైతం అల్ ఘైస్‌తో కలిసి పాల్గొన్నారు. వియూసిఏ అంటే అస్థిరత, అనిశ్చితి, సంక్లిష్టత మరియు అస్పష్టత. ఇది స్థిరమైన, అనూహ్యమైన మార్పు యొక్క పరిస్థితిని వివరిస్తుంది. ఇది ఇప్పుడు కొన్ని పరిశ్రమలు మరియు వ్యాపార ప్రపంచంలోని ప్రాంతాలలో ప్రమాణంగా ఉంది.

ప్రపంచ ఇంధన ఉత్పత్తి మరియు సరఫరా పరిస్థితిని ప్రస్తావిస్తూ పరివర్తన సక్రమంగా జరిగేలా చూడడమే సవాలు అని కేంద్ర మంత్రి పూరీ పేర్కొన్నారు. మనం సాంప్రదాయ ఇంధనానికి ప్రాప్యతను కలిగి ఉన్నామని మరియు క్లీనర్ ఇంధనానికి ఊహాజనిత పరివర్తన ఉందని చెప్పారు. సమతుల్య మరియు వాస్తవిక సంభాషణ అవసరం అని మరియు శిలాజ ఇంధనాన్ని దూషించడం కాదు ''అని కేంద్ర మంత్రి పూరీ అన్నారు.

ఒపెక్ సెక్రటరీ జనరల్ అల్ ఘైస్ మాట్లాడుతూ ఇంధన పరివర్తన చాలా ముఖ్యమైనది అయినప్పటికీ "ఇంధన పరివర్తన అనేక మార్గాలను కలిగి ఉంటుంది. శక్తి పరివర్తనను మనం ఈ విధంగా చూడాలి. ఒపెక్‌లో మేము పెట్టుబడులు పెట్టడం కొనసాగిస్తాము మరియు రాబోయే 20 సంవత్సరాలలో మాకు వందల బిలియన్ల పెట్టుబడి అవసరం అని చెప్పారు.అల్ గైస్ శిలాజ ఇంధన ఉత్పత్తిలో పెట్టుబడి అవసరాన్ని కూడా నొక్కి చెప్పారు. "డిమాండ్ పెరగడం కొనసాగించే అవకాశం ఉన్నందున మేము పెట్టుబడి పెట్టాలి" అన్నారాయన.పునరుత్పాదక ఇంధన వనరులు ప్రపంచ ఇంధన అవసరాలను పూర్తిగా తీర్చలేవని ఖతార్ ఇంధన వ్యవహారాల సహాయ మంత్రి షెరిదా అల్ కాబీ అన్నారు. "మేము శిలాజ ఇంధనాన్ని ఉపయోగించము అని చెప్ప ఓడం బాధ్యత కాదని అన్నారాయన.

రిపబ్లిక్ ఆఫ్ గయానా సహజ వనరుల మంత్రి విక్రమ్ భరత్ మాట్లాడుతూ గయానా ఆఫ్‌షోర్‌లో కనుగొనబడిన కొత్త హైడ్రోకార్బన్ శ్రేయస్సు వైపు ఒక అడుగు అని అన్నారు. "కొత్త హైడ్రోకార్బన్ ఆఫ్‌షోర్ గయానా కనుగొనడం ప్రపంచం మనల్ని గమనించేలా చేసింది. మా విధానం చాలా సులభం. సాధ్యమైనంత వేగంగా భూమి నుండి హైడ్రోకార్బన్‌లను పొందడం మరియు సాంప్రదాయ రంగాలను నిర్మించడానికి ఉపయోగించడం ''అని అతను పేర్కొన్నాడు.ఇండియా ఎనర్జీ వీక్ 2024 ఫిబ్రవరి 6 నుండి 9 వరకు గోవాలో నిర్వహించబడుతోంది. ఇది భారతదేశ అతిపెద్ద మరియు ఏకైక ఇంధన ప్రదర్శన మరియు సమావేశం. భారతదేశ శక్తి పరివర్తన లక్ష్యాల కోసం ఇది మొత్తం శక్తి విలువ గొలుసును ఒకచోట చేర్చి ఉత్తేజకరంగా ఉపయోగపడుతుంది. గ్లోబల్ ఆయిల్ అండ్ గ్యాస్ సీఈఓలు మరియు నిపుణులతో ప్రధాన మంత్రి రౌండ్ టేబుల్ సమావేశం కూడా నిర్వహించారు.స్టార్టప్‌లను ప్రోత్సహించడం మరియు వాటిని ఎనర్జీ వాల్యూ చైన్‌లో ఏకీకృతం చేయడం భారతదేశ ఎనర్జీ వీక్ 2024లో ఒక ముఖ్యమైన నేపథ్యం. వివిధ దేశాల నుండి దాదాపు 17 మంది ఇంధన మంత్రులు, 35,000 మందికి పైగా ఆహ్వానితులు మరియు 900 కంటే ఎక్కువ మంది ఎగ్జిబిటర్లు ఇందులో పాల్గొంటారని భావిస్తున్నారు. కెనడా, జర్మనీ, నెదర్లాండ్స్, రష్యా, యూకే మరియు యూఎస్ఏ దేశాలప్రత్యేక కంట్రీ పెవిలియన్‌లు కూడా ఇందులో ఉన్నాయి. ఇంధన రంగంలో భారతీయ ఎంఎస్ఎంఈల ముందున్న వినూత్న పరిష్కారాలను ప్రదర్శించడానికి ప్రత్యేక మేక్ ఇన్ ఇండియా పెవిలియన్ కూడా నిర్వహించబడుతోంది.

బస్సు, లారీ ఢీ.. 20మందికి తీవ్ర గాయాలు..

అమరావతి, ఫిబ్రవరి 8: కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం గుట్టపాడు గ్రామ స్టేజి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 20 మందికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు

చెన్నై నుంచి రాజస్థాన్ కి వెళున్న లారీ గుట్టపాడు స్టేజి వద్ద నంద్యాల నుండి కర్నూల్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనక వైపు నుంచి ఢీకొంది.

ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ సీకే రాములకు కాలు విరిగింది. 20మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన ప్రయాణీకులను అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారెడ్డి తెలిపారు. మధుసూదన్ రావు, నక్క దేవి, కీర్తన, ఓబయ్య, ఏంజెల్, విక్టోరి లకు గాయాలయ్యాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న సాదు రమేష్ రెడ్డి

ఖమ్మం, ఫిబ్రవరి 8:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు (బొక్కలగడ్డ) మున్నేరు వంతెన పక్కన ఉన్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం వద్ద దేవస్థానం పూజారి ఉప్పిసాయి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క-సారలమ్మ మినీ జాతర సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాదు రమేష్ రెడ్డి పాల్గొని వనదేవత మూర్తులను దర్శించుకుని మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మేడారం జాతర లాగా తలపిస్తున్న ఈ వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. వచ్చిన భక్తులకు, ప్రజలపై అమ్మవార్ల అనుగ్రహం ఎల్లవేళల్లో ఉండాలని ఆకాంక్షించారు. దాతలు ఫణీంద్ర సహకారంతో సుమారుగా 2 వేల మంది భక్తులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాళం సతీష్, పోలూరి రమేష్, ఎస్కే జానీ మియా, శబరి స్వామి చౌదరి, ఓరుగంటి లైలా, బాబు చౌదరి, శ్రీను స్వామి చౌదరి, వెంకీ స్వామి చౌదరి, సైదులు స్వామి చౌదరి, త్రిపుర, కళ స్వామి చౌదరి, సాయి, మేరీ మాలక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లాలో ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు అరెస్ట్

మహబూబాబాద్, ఫిబ్రవరి 8:మహబూబాబాద్‌జిల్లాలో ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి 12 తులాల బంగారం, 53 తులాల వెండి వస్తువులు, పల్సర్ బైకును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.

వారిని ఆపి బండి కాగితాలు అడుగగా వారి వద్ద ఎలాంటి ధృవపత్రాలు లేకపోవడంతో అనుమానంతో వారిని విచారించగా పలు దొంగతనాలకు పాల్పడినట్లు పొన్నాల శివశంకర్(42)ఎడ్ల సుమన్ (34) ఒప్పుకున్నారని పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. నిందుతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇక ఎప్పటికీ ఎన్డీయే కూటమిని వదలను : నితీశ్ కుమార్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఏ కూటమిలోనూ ఎక్కువ కాలం కొనసాగని బీహార్ సీఎం, జేడీయూ నేత నితీశ్ కుమార్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక ఎప్పటికీ ఎన్డీయే కూటమిలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇప్పటికే రెండుసార్లు ఎన్డీయే కూటమిని వదిలేసి ఉండొచ్చని కానీ, ఇక ఎప్పటికీ అలా చేయనని తెలిపారు.నితీశ్ కుమార్ ఇటీవలే మహాకూ టమిలోని ఆర్జేడీతో తెగతెంపులు చేసుకొని బీజేపీతో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం తొలిసారి ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మోదీతోపాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం నితీశ్ కుమార్ మీడియాతో మాట్లాడారు.'బీహార్‌లో ఎన్డీయే కూటమితో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రజలకు సేవ చేయడమే మా ప్రాథమిక లక్ష్యం. కేంద్రం, రాష్ట్రంలోని ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వంతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వంలో రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం అభివృద్ధిలో కొత్త శిఖరాలను చేరుకుంటుందని నాకు పూర్తి విశ్వాసం ఉంది' అని ఆయన అన్నారు. 2013లో ఎన్డీయేతో తన బంధాన్ని తెంచుకోకముందు 1995 నుంచి బీజేపీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా నితీశ్ గుర్తు చేసుకున్నారు.

ఎల్ఎన్‌జి యాజ్ ఎ ట్రాన్స్‌పోర్టేషన్ ఫ్యూయల్ ఇన్ మీడియం అండ్ హెవీ కమర్షియల్ వెహికల్' రిపోర్ట్ విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8:నీతి ఆయోగ్ మరియు నెదర్లాండ్ కింగ్‌డమ్ రాయబార కార్యాలయం ఫిబ్రవరి 6, 2024న ఇండియా ఎనర్జీ వీక్‌లో 'ఎన్ఎన్‌జి యాజ్ ఎ ట్రాన్స్‌పోర్టేషన్ ఫ్యూయల్ ఇన్ మీడియం అండ్ హెవీ కమర్షియల్ వెహికల్' పేరుతో నివేదికను విడుదల చేసింది. నీతి ఆయోగ్ మరియు నెదర్లాండ్స్ కింగ్‌డమ్ రాయబార కార్యాలయం 2020 నుండి స్టేట్‌మెంట్ ఆఫ్ ఇంటెంట్ (ఎస్ఓఐ) భాగస్వామ్యం కింద ఇంధన పరివర్తన రంగంలో చురుకుగా సహకరిస్తున్నాయి. సహకారం యొక్క మొదటి ఫలితంగా నివేదిక విడుదల చేయబడింది.

ఈ నివేదికను భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ వైస్ ఛైర్‌పర్సన్ శ్రీ సుమన్ బేరీ మరియు నెదర్లాండ్ ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ అండ్ క్లైమేట్ పాలసీ ఎనర్జీ ఎన్వోయ్ హెచ్.ఈ. ఫ్రెడరిక్ విస్సెలింక్ సంయుక్తంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ప్రవీణ్ మల్ ఖనూజా, ఇండియా,నెపాల్,భూటాన్‌లో నెదర్లాండ్ రాయబారి హెచ్.ఈ. శ్రీమతి మారిసా గెరార్డ్స్ మరియు షెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీల ఛైర్మన్ శ్రీమతి మాన్సీ త్రిపాఠి, మరియు ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కమల్ కిషోర్ చటివాల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ సుమన్ బేరీ మాట్లాడుతూ "నీతి ఆయోగ్ మరియు నెదర్లాండ్స్ ఎంబసీ సంయుక్తంగా రూపొందించిన ఈ నివేదిక ఎల్ఎన్‌జిని ఇంధన వనరుగా పెంచడం మరియు మధ్యస్థ మరియు వాణిజ్య వాహనాల విభాగంలో దాని వినియోగాన్ని అనుకూలీకరించడంపై దృష్టి సారించింది. ఇది వివిధ వాటాదారులు ఎదుర్కొంటున్న సమన్వయ సమస్యలను పరిశీలిస్తుంది మరియు ఈ నవాళ్లను పరిష్కరించడంలో ఇతర దేశాల నుండి నేర్చుకోగల పాఠాలను హైలైట్ చేస్తుంది " అని చెప్పారు.

నెదర్లాండ్స్ ఎనర్జీ రాయబారి శ్రీ. ఫ్రెడరిక్ విస్సెలింక్ మాట్లాడుతూ "భారతదేశం పలే నెదర్లాండ్స్ కూడా క్లీన్ ఎనర్జీలో గణనీయమైన ప్రగతిని సాధిస్తోంది. ఇంధన పరివర్తన ద్వారా కార్బన్ తగ్గింపుపై ప్రాథమిక దృష్టి సారించింది. అంతర్జాతీయ వాతావరణ లక్ష్యాన్ని సాధించడానికి 2015 పారిస్ ఒప్పందం, ఇంధన రంగంలో నెదర్లాండ్స్ నైపుణ్యం భారతదేశ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాలతో కలిసి పనిచేయడానికి గొప్ప అవకాశం ఉంది. హరిత హైడ్రోజన్ విప్లవాన్ని ప్రారంభించేందుకు మరియు శిలాజ ఇంధనాల స్థానంలో నెదర్లాండ్స్ యూరోపియన్ కార్యక్రమాలలో ముందంజలో ఉంది. ఐరోపా రెండవది అతిపెద్ద హైడ్రోజన్ ఉత్పత్తిదారు, దానిని పరిశుభ్రమైన మార్గంలో ఉత్పత్తి చేయాలనే ఆశయంతో మరియు 'వెన్నెముక' అని పిలువబడే రాబోయే హైడ్రోజన్ నెట్‌వర్క్‌తో భవిష్యత్తులో పెద్ద గ్రీన్ హైడ్రోజన్ వాల్యూమ్‌లకు ఎంట్రీ పాయింట్‌ను అందిస్తోంది. నెదర్లాండ్స్ తన అంతర్జాతీయతో కలిసి గ్రీన్ హైడ్రోజన్ పరిష్కారాలను అన్‌లాక్ చేయడానికి ఆసక్తిగా ఉంది" అని చెప్పారు.

పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ ప్రవీణ్ మల్ ఖనూజా మాట్లాడుతూ "ప్రాథమిక ఇంధన సరఫరాలో 15% గ్యాస్ వాటాను సాధించడంలో మరియు 2070 నాటికి నికర జీరో లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడే వ్యూహాలను నివేదిక హైలైట్ చేస్తుంది. మంత్రిత్వ శాఖ బహుముఖంగా వ్యవహరిస్తోంది. ఇంధనంగా ఎల్ఎన్‌జి వైపు దృష్టి సారిస్తుంది మరియు దానికి సంబంధించి వాటాదారులతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉంటుంది'' అని వెల్లడించారు.

నీతి ఆయోగ్‌తో భాగస్వామ్యం ఫలితంగా ఏర్పడిన ముఖ్యమైన నివేదికను ప్రారంభించడం పట్ల భారతదేశంలోని నెదర్లాండ్స్ రాయబారి శ్రీమతి మారిసా గెరార్డ్స్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. అటువంటి సహకార విజ్ఞాన కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న షెల్ ఇండియా వంటి అందరికీ పచ్చటి భవిష్యత్తు వైపు ఆవిష్కరణలు మరియు పురోగతిని అందించడంలో భారతదేశంలోనే కాకుండా నెదర్లాండ్స్‌లో కూడా ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె నొక్కి చెప్పారు. ఇంకా, ఈ ఉమ్మడి నివేదిక స్థిరమైన అభివృద్ధికి మరియు వాతావరణ-స్థిరమైన ఆర్థిక వ్యవస్థలుగా మారడానికి తమ శక్తి రంగాన్ని మార్చడానికి రెండు దేశాల నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

భారతదేశంలో ఎల్ఎన్‌జి స్వీకరణ కోసం వివిధ సవాళ్లు మరియు అడ్డంకులను నివేదిక అన్వేషిస్తుంది మరియు కార్యాచరణ పరిష్కారాల రోడ్‌మ్యాప్‌ను సిఫార్సు చేస్తుంది. డిమాండ్ సృష్టి మరియు మార్కెట్ సీడింగ్ అనే సమీప లక్ష్యాల ద్వారా ఈ సిఫార్సుల కోసం పారదర్శక అమలు ఫ్రేమ్‌వర్క్‌ను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని నివేదిక మరింత హైలైట్ చేస్తుంది.

నీతి ఆయోగ్ మరియు నెదర్లాండ్స్ రాయబార కార్యాలయం ఇంధన పరివర్తనతో పాటు వృత్తాకార ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారించి, సుస్థిరతపై తమ సహకారాన్ని మరింత తీవ్రతరం చేయడానికి కలిసి పని చేయాలని యోచిస్తున్నాయి.

కళలను పరిరక్షించే గొప్ప మనస్సున్న మానవతావాది కె.వి.రమణాచారి

– వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్); సంస్కృ?కతి, కళలను పరిరక్షించే గొప్ప మనస్సున్న మానవతావాది, మేధావి డాక్టర్ కె.వి.రమణాచారి అని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయం పూర్వ వైస్ చాన్స్ లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు.

బుధవారం రాత్రి త్యాగరా య గానసభలో జరిగిన సాంస్కృ?కతిక కార్యక్రమాల సందర్భంగా గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా సాహిత్య సభ మానస ఆర్ట్స్ థియేటర్స్ అధినేత, ప్రముఖ కవి రఘుశ్రీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కవి రఘుశ్రీ రచించిన 'కవీంద్రమోక్షం' నిర్మల చేసిన హింది అనువాదం సంపుటిని ఆవిష్కరించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం, ఆదర్శప్రాయమైన విషయమని అన్నారు. రఘుశ్రీ రచన ఎంతో విలక్షణమైందని, హాస్య, వ్యంగ్య, సామాజిక స్పృహ కలిగిన కవితలున్నాయన్నారు. ఉత్తమ సాహిత్య గ్రంథావిష్కరణతో పాటు సమాజహితం కోసం శ్రమించే కవులచే కవి సమ్మేళనం నిర్వహించడం గొప్పదని, ఇందుకు గానసభ వేదిక కావడం అభినందనీయమన్నారు. అనంతరం జరిగిన కవిసమ్మేళనంలో కవులు తమ అమూల్యమైన కవితలను వినిపించారు. సభలో లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, రాధశ్రీ, గుళ్ళపల్లి ఆంజనేయులు, కెఎల్. కావేశ్వరరావు, బాలగంగాధరయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలవని జగ్గారెడ్డి.. ఎమ్మెల్యేలనే తీసుకెళ్తారా.. : ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 8: కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డిపై బాల్కొండ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా గెలవని జగ్గారెడ్డి.. మా ఎమ్మెల్యేలనే తీసుకెళ్తారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

మా ఎమ్మెల్యేలను తీసుకెళ్లేంత మొగోళ్లు కాంగ్రెస్‌లో లేరు అని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగితే ఇలాంటి వ్య

పోలీసులు అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కలిగి ఉండాలి

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి వార్షిక మొబైలైజేషన్ లో భాగంగా గురువారం జిల్లాలోని సార్దపూర్ బెటాలియన్ లో గల ఏర్పాటు చేసిన ఫైరింగ్ రేంజ్ నందు ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి తో కలసి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యవేక్షించారు. అనంతరం ఎస్పీ కూడా ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడంతో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. ఫైరింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ శిక్షణలో డిఎస్పీలు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సిఐలు రఘుపతి, సదన్ కుమార్, శశిధర్ రెడ్డి, కరుణాకర్, కిరణ్ కుమార్, ఆర్ఐలు యాదగిరి, మాధుకర్, రమేష్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

కరీంనగర్, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ నగర సంస్థ ఒకటో డివిజన్ తీగల గుట్టపల్లి లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కు డివిజన్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమై నాలుగు సంవత్సరాలైనా నేటికీ డివిజన్ ప్రజలకు తాగునీరు అందలేని దయనీయ పరిస్థితి ఉందని కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా డివిజన్లోని సరస్వతి నగర్ త్రాగునీటి సమస్య ఇబ్బందికరంగా మారిందని,. గత నాలుగు సంవత్సరాలుగా తన సొంత డబ్బులతో ట్యాంకర్ల ద్వారా ప్రతి వేసవికాలంలో ప్రజలకు మంచినీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. డివిజన్లో ఇంతవరకు పైప్ లైన్ పనులు ఇంకా పూర్తి చేయలేదని, పైప్ లైన్ పూర్తిచేసిన వీధులలో కనీసం తాగునీరును అందించడం లేదన్నారు. గతంలో 24 గంటలు మంచినీటిని ఇస్తామని చెప్పిన నేటి కి ఆ హామీని నిలబెట్టుకోలేకపోయారని, ఒకటో డివిజన్లో ఒక గంట కూడా తాగునీటిని ఇచ్చే పరిస్థితిలో నగరపాలక సంస్థ లేదని , కనీసం ఇప్పటికైనా పైపులైను డివిజన్లో పూర్తి చేసి ఈ వేసవి కాలం లోపు మంచినీటిని ప్రజలకు అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను , కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ వినతి పత్రం ద్వారా కోరారు.

జిల్లా స్థాయి అబకస్ పోటీలో కిడ్స్ కాన్వెంట్ విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ లోని కళ్యాణి గార్డెన్స్ లో విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి అబకస్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో వేములవాడ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో 2వ తరగతికి చెందిన జి షణ్ముఖ ప్రియా, 4వ తరగతికి చెందిన ఏ శాన్వి, 5వ తరగతికి చెందిన సిహేచ్ సారిక కన్సలేషన్స్ బహుమతి పొందారు. పోటీలో పాల్గొన్న మిగత విద్యార్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లను అందించారు. బహుమతి పొందిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వసూపియా, కరస్పాండంట్ నరాల దేవేందర్ అభినందించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్‌ని గెలిపించాలి

-బీజేపీ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో గురువారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెన్నమనేని వికాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ దేశాన్ని, మన ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన ఘనత మోదీదే అన్నారు. తొమ్మిది సంవత్సరాల పరిపాలన కాలంలో ప్రధాని మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ఉందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి, మోడీకి రిటర్న్ గిఫ్ట్ ఇవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, గోపాడి సురేందర్ రావు, బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పెళ్లికి నిరాకరించిందని నడిరోడ్డుపై నరికేశాడు..

ఆదిలాబాద్, ఫిబ్రవరి 8: నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని శివాజీ నగర్‌లో దారుణం చోటుచేసుకుంది. నడిరోడ్డుపై శ్రీకాంత్ తన ప్రియురాలు గొడ్డలితో దాడి చేశాడు..దీంతొ ఆ యువతి స్పాట్‌లోని ప్రాణాలు విడిచింది. అదేవిధంగా అలేఖ్యపై దాడి చేస్తుండగా.. అడ్డొచ్చిన ఆమె వదిన, మూడేళ్ల కుమారుడిపై కూడా ప్రేమోన్మాది శ్రీకాంత్ దాడికి దిగాడు. దీంతో తల్లి, కొడుకుకు గాయాల య్యాయి. అనంతరం నిందితుడు అక్కడ నుంచి పరారయ్యాడు.

ఖానాపూర్ పట్టణ ంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న అలేఖ్య ను అదే కాలనీలో నివసిస్తున్న శ్రీకాంత్ తో ప్రేమికులు అయిత అలేఖ్యకు తల్లిద ండ్రులు మరొకరితో వివాహం నిశ్చ యించారు..

దీంతో ఆమెపై గొడ్డలి తో దాడి చేసి చంపివేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అలేఖ్య శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం పంచనామా నిర్వహిం చారు ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కొరకు నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తప్పించుకొని పారిపోయిన నిందితుడు శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు.

తెలంగాణ బీజేపీ శాసనసభ పక్షనేతగా ఏలేటి మహేశ్వర రెడ్డి?

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: తెలంగాణ బీజేపీ శాసనసభ పక్షనేతగా ఏలేటి మహేశ్వర రెడ్డిని నియమించే అవకాశం ఉంది. ఈ మేరకు బీజేపీ అగ్రనాయకత్వం నేడు అధికారికంగా ప్రకటించనుందని సమాచారం. ప్రస్తుతం నిర్మల్ ఎమ్మెల్యేగా ఉన్న ఏలేటి మహేశ్వర రెడ్డి.. 2009లో ప్రజారాజ్యం పార్టీలో ఎమ్మెల్యేగా పనిచేశారు. కాగా అసెంబ్లీ బీఏసీ సమావేశానికి 8 మంది బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒకరిని పిలవాలని ఆ పార్టీ శాసనసభ్యులుస్పీకర్‌ను కోరారు. ఈ క్రమంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డిని పిలవాలని బీజేపీ ఎమ్మెల్యేలంతా సంతకాలు చేసిన లేఖను స్పీకర్‌కు అందించారు. దీంతో బీజేపీ నుంచి ఏలేటి మహేశ్వరరెడ్డి బీఏసీ సమావేశానికి హాజరయ్యారు. దీనిని బట్టి బీజేపీ శాసనసభా పక్షనేతగా ఏలేటి మహేశ్వరరెడ్డి పేరు ఖరారు అయినట్టేనని పలువురు చెబుతున్నారు.

అసెంబ్లీలో లీడర్ ఆఫ్ అపోజిషన్ కు చిన్న ఛాంబర్ కేటాయించటం అవమానించటమే

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు గెలిచిన దగ్గర ప్రోటో కాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయి

-మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్):అసెంబ్లీలో లీడర్ ఆఫ్ అపోజిషన్ కు చిన్న ఛాంబర్ కేటాయించి అవమానించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలందరం కలిసి స్పీకర్ ను కలిసి వివరించినట్లు తెలిపారు.గత ంలో ఉన్న ఎల్ఓపి ఛాంబర్ స్పీకర్ మీద గౌరవంతో ఇచ్చాము.మా ఎల్ ఓపికి పెద్ద ఛాంబర్ ఇస్తామని చిన్నది ఇచ్చారు.ఇది కరెక్ట్ కాదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి 5గురు సభ్యులు ఉన్నప్పుడు కూడా మేము ఎల్ఓపి రూమ్ ఇచ్చాం..ఇప్పుడు మా ఎల్ఓపి కి ఇచ్చిన రూమ్ విషయంలో మరోసారి ఆలోచించి ఛాంబర్ కేటాయించాలని స్పీకర్ ను కోరామన్నారు.బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు గెలిచిన దగ్గర ప్రోటో కాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయి. దీని పైన స్పీకర్ కు పిర్యాదు చేశామన్నారు. సంగారెడ్డిలో చింతా ప్రభాకర్ ఎమ్మెల్యే అనే విషయం మర్చిపోతున్నారని, ఓడిఎ ోయిన అభ్యర్థి భార్యకు ప్రోటోకాల్ ఇస్తున్నారన్నారు.స్థానిక ఆర్డీవో కూడా అలానే చేస్తున్నారు. ఆర్డీవో మీద ఫిర్యాదు చేశాం.ఓడి పోయిన కాంగ్రెస్ అభ్యర్థులకు పోలీస్ ఎస్కార్ట్ వెహికల్ ఇస్తున్నారు. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి. ముఖ్యమంత్రులు, వస్తారు పోతారు డిజిపి ఆలోచించాలన్నారు..

బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నేతలు

ఖమ్మం, ఫిబ్రవరి 8:(నేటినిజం ప్రతినిధి): కొనిజర్ల మండలం పెద్దమునగాల గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ అనుచిత వాఖ్యలు చేయడమే కాకుండా తీవ్రంగా దుర్భాషలాడడంతో తీవ్ర అగ్రహానికి లోనైనా కాంగ్రెస్ వాదులు బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా విమర్శించి చివరకు బాల్క సుమన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై స్థాయికి మించిన వాఖ్యలు ఎవరు చేసిన గుండు కొట్టించి గాడుదులపై ఊరేగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రవాణదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

-జిల్లా ఎస్పీ అఖిల్ మాహాజన్

-విద్యార్థుల చేత రోడ్డు భద్రత నియమాలపై ఫ్లాష్ మాబ్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): రోడ్ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద శ్రీ చైతన్య స్కూల్ కి చెందిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు,ట్రాఫిక్ ,రోడ్ ప్రమాదాల నిర్మూలనకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలియజేస్తూ రూపొందించిన ప్లాకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరిని ఆకట్టుకున్నాయి.

ఈ ఫ్లాష్ మాబ్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన రోడ్ భద్రత నియమాలకు సంబంధించిన ప్లాకార్డ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి పలువురిని ఆకట్టుకోవడంతో పాటు ఆలోచింపచేసే విధంగా ఉన్నాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రతి వాహన దారుడు ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్ళిన తన కోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటరన్న విషయాన్ని వాహన దారులు గుర్తించాలని, అనుకొని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు.ప్రతి వాహన దారుడు తప్పకుండా హెల్మెట్, షీట్ బెల్ట్ ధరించాలని , అతి వేగం, ర్యాస్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని,రాంగ్ రూట్ లో వాహనాలు నడుపవద్దని ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ ,రోడ్ భద్రత నియమాలు పాటించాలి అన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, సిఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సిబ్బంది, ప్రిన్సిపల్ ఆకునూరి వెంకటేష్, డీన్ గాజుల గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

-ప్రసూతి మరణాలు పూర్తిగా తగ్గించడంపై దృష్టి సారించాలి

-కలెక్టర్ అనురాగ్ జయంతి

- వైద్య అధికారులతో సమీక్ష

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 8: (నేటినిజం ప్రతినిధి): మాతా శిశు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యాధికారుల ను ఆదేశించారు.

ప్రసూతి మరణాలు పూర్తిగా తగ్గించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ అధికారులు, సంబంధిత వైద్యాధికారులతో మెటర్నల్ డెత్ పై సమీక్ష నిర్వహించి, ప్రసూతి సమయంలో గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం, గతంలో ప్రభావితం చేసిన అంశాలను అధిగమించడం, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ జిల్లాలో ఇది వరకు ప్రసూతి సమయంలో వివిధ ఆరోగ్య సమస్యల కారణంగా చనిపోయిన గర్భిణీలు, శిశువుల వివరాలపై ఆరా తీసి, వారు చనిపోవడానికి గల కారణాలు ఏమిటి, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలపై వైద్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యుల తోనూ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు చెకప్ లతో పాటు హైరిస్క్ కేసులను గుర్తించి వారికి మెరుగైన ట్రీట్ మెంట్ అందించాలన్నారు. రకరకాల పారామీటర్స్ లో కేసులు వస్తాయని, ఏయే కేసుకు ఎలాంటి ట్రీట్ మెంట్ చేయాలో ఒక ప్రోటోకాల్ ప్రకారం చికిత్స అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. తద్వారా ప్రసూతి మరణాలను తగ్గించవచ్చని అన్నారు. ఆశా, ఏఎన్ఎం లు క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కల్పించి, వారి పరిధిలో ఉన్న గర్భవతులకు ఎలాంటి లక్షణాలు వచ్చినా వారిని అప్రమత్తం చేసి, వారి ఆరోగ్య పరిస్థితిపై సంబంధిత మెడికల్ ఆఫీసర్ కు నివేదించేలా చూడాలని వివరించారు.సమావేశంలో జిల్లా ఉప వైద్యాధికారులు రజిత, శ్రీ రాములు, సిరిసిల్ల జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు సంతోష్, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా. మురళీధర్ రావు, వేములవాడ ఏరియా ఆస్పత్రి వైద్యులు మహేష్ రావు, ప్రోగ్రామ్ ఆఫీసర్లు నయీమా, ఉమ, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎం లు, ఆశా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణం

- పరిశుభ్రతే నులిపురుగులకు విరుగుడు: డాక్టర్ లిల్లీ మేరి

సిద్దిపేట ఫిబ్రవరి 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి రెడీ అయిన క్షణంలోనే కడుపునొప్పి అంటూ విల్లవిల్లాడుతారు. కొందరు తల్లిదండ్రులు బడి తప్పించుకోవడానికి అనుకుంటారు. మరికొందరు ఆకస్మాత్తుగా వచ్చే నొప్పిని చూసి గాబరా పడతారు. ఒక్కోసారి ఇది నులిపురుగుల వల్ల అయ్యి ఉండవచ్చు. పిల్లల ఆరోగ్యం పై అప్రమత్తంగా ఉండే తల్లిదండ్రులను ఇబ్బందికి గురి చేసే నులిపురుగులు తయారు కావడానికి ప్రధాన కారణం పరిశుభ్రత పాటించక పోవడమే అని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు. నులిపురుగులతో ఒక్కోసారి ప్రాణాంతకమైన సమస్యలు కూడా వస్తాయి. రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణం అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

సంవత్సరం పిల్లవాడి నుండి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులిపురుగులు, కొరడా పురుగులు, కొంకి పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు లాంటివి మన పొట్టలు చేరి అనేక రోగాలకు కారణం అవుతుంటాయి. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది ఫిబ్రవరి 10వ తారీఖున దేశవ్యాప్తంగా నేషనల్ డి వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) గా జరుపుకుంటారు అని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

పిల్లల్లో తలెత్తే సమస్యలు:

రక్తహీనత, ఆకలి మందగించడం, శారీరకంగా బలహీనులు కావడం, కడుపునొప్పి, వికారముగా ఉండడం, వాంతులు, విరోచనాలు, మలములో రక్తం రావడం, మానసిక ఆందోళన వంటి అనేక రకాల సమస్యలకు నులిపురుగులు కారణమవుతాయని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

ఎలా వ్యాపిస్తాయి అంటే:

నులిపురుగుల గుడ్లు మలము ద్వారా బయటకు వచ్చి మట్టిని కలుషితం చేస్తాయని, ఈ గుడ్లు మట్టిలో లార్వాలుగా ఉంది చెందుతాయని లిల్లీ మేరి అన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకోవటం, చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం వలన ఈ గుడ్లు లార్వాలు వారి లోపలికి చేరుకుంటాయని, పిల్లల్లో చేరిన లార్వాలు, గుడ్లు, క్రిములుగా వృద్ధి చెందుతాయని, ఎదిగిన నులిపురుగులు తిరిగి గుడ్లను ఉత్పత్తి చేసి పిల్లలకు అనారోగ్యం కలిగిస్తాయని డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

ఒక్క మాత్రతో నులిపురుగులకు చెక్:

తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా పిల్లల్లో నులిపురుగులు పెరగకుండా జాగ్రత్త పడవచ్చని ముఖ్యంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రం తప్పనిసరిగా వేయాలని, ఈ మాత్రలను పంపిణీకై ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు అనగా ఫిబ్రవరి 10 మరియు ఆగస్టు 10వ తేదీల్లో ప్రత్యేకంగా గ్రామాలల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, ఒకటి నుంచి ఐదు సంవత్సరాల పిల్లలకు ఏవైనా కారణాలతో పాఠశాలలకు వెళ్ళని పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలోనూ, 6 నుండి 19 సంవత్సరాల పిల్లలకు వారు చదువుకునే పాఠశాల ల్లో ప్రభుత్వ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈమాత్రలు వేస్తారని సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

మాత్రలతో ప్రయోజనాలు ఎన్నో:

ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడంతోపాటు వైద్యుల సూచనకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను క్రమం తప్పకుండా వెయ్యడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రధానంగా నులిపురుగుల భారి నుండి పిల్లలను కాపాడవచ్చు. రక్తహీనత,,పోషకాహార లోపము వంటి సమస్యలు అధిగమించవచ్చు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది. శారీరక, మానసిక పెరుగుదలతో పాటు వికాసం పెంపొందుతుంది. పనిచేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు గల వారికి మాత్రలు వేయరాదని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

తీసుకోవలసిన జాగ్రత్తలు:

జాగ్రత్తలు తీసుకుంటే నివారించవచ్చని, తల్లిదండ్రులు తమ పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సహాయ ఆచార్యులు లిల్లీ మేరి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదు. భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తరువాత సబ్బుతో కాళ్లు చేతులు కడుక్కోవాలి.

బయటకు వెళ్లేటప్పుడు చెప్పులు ధరించేలా చూడాలి. పెరిగిన గోళ్ళను ఎప్పటికప్పుడు తొలగించాలి. చేతి వేళ్లలో మట్టి లేకుండా ఉంచుకోవాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి. వేడి ఆహారం తీసుకోవడంతో పాటు ఆహారంపై ఎప్పుడు కప్పి ఉంచాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

ప్రధాన ఉపాధ్యాయులకు సూచనలు:

నులిపురుగుల నివారణకు మాత్రలు పంపిణీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులు అన్నీ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు అందిస్తారని మాత్రను వేయడానికి వచ్చే ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని కోరారు. విద్యార్థులు మాత్రను నేరుగా మింగకుండా చప్పరించిన తర్వాత మిగిలిన మాత్రను మింగేలా చూడాలని లిల్లీ మేరీ అన్నారు. 6 నుంచి 18 సంవత్సరాల లోపు వారికి పూర్తి మాత్రను ఆరేళ్లలోపు వారికి సగం మాత్రను వేయాలని, సమీపంలోని ఆరోగ్య కేంద్రం ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని, కడుపులో నులిపురుగులు ఎక్కువగా ఉండే విద్యార్థులకు వాంతులు, విరోచనాలు, తలనొప్పి, కడుపునొప్పి వంటి ప్రతికూల పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంటుందని, అయితే వీటి వల్ల ఎలాంటి నష్టముండదని, వారిని కేవలం నీడలో కూర్చోబెడితే సరిపోతుంది అని, మాత్ర గొంతులో ఇరుక్కుపోయిన సందర్భంలో వారిని తొడలపై కూర్చోబెట్టుకొని వీపుపై మాత్ర బయటకు వచ్చేవరకు తట్టాలని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.